


అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

మంగళవారం 03 జనవరి 2023

ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు నిర్వహించాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సూర్యాపేట జిల్లాలో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక ప్రాజెక్టు నిర్వహించాలని నడిగూడెం మండలకేంద్రానికి చెందిన వ్యవసాయ జర్నలిస్టు, ప్రకృతి వ్యవసాయం ప్రచారకర్త మొలుగూరి గోపయ్య కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్,జిల్లా వ్యవసాయ అధికారి రామారావునాయక్‌లకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు.జిల్లాలో పలుచోట్ల పలువురు రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తూ తోటి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పెట్టుబడులు తగ్గించుకొని సహజ సిద్ధ పద్ధతులు పాటిస్తూ ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని వివరించారు.ఇంకా అనేక మంది రైతులను చైతన్యపరిచి అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

విద్యుత్ టవర్ లైన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్



పట్టణంలో రోడ్డు విస్తరణలో బాగంగా రోడ్డు వెంట ఉన్న పురాతన విద్యుత్ లైన్ ను తీసివేసి నాణ్యతతో టవర్ లైన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి సోమవారం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వర చారికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుంచం రాజు , విజయ్, బస్వరజ్, జగదీష్ యాదవ్, భీమ్ రాజు పాల్గొన్నారు

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

- 5న ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సంఘర్షణ యాత్ర రాక
- సీఐటీయూజిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నల్లగొండ



రవాణా రంగంలో పనిచేస్తున్న ట్రాన్స్‌పోర్ట్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, మోటార్ వాహన చట్టం 2019 ని సవరించాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండేపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్డులోని శ్రీ లక్ష్మీ గణపతి మినీ ట్రాన్స్‌ఫోర్ట్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం వద్ద రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. జనవరి 3 నుండి 11 వరకు రాష్ట్రవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర రోడ్ ట్రాన్స్‌ఫోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. వీరయ్య, శ్రీకాంత్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ యాత్ర ఈ 5 ఉదయం 10 గంటలకు నల్లగొండ పట్టణానికి వస్తుందని, ఆ యాత్రకు ఘనంగా స్వాగతం పలికి రవాణా రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వినతి పత్రాలు ఇవ్వాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టం 2019 తీసుకువచ్చి డ్రైవర్లకు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేరళ ప్రభుత్వం తరహాలో సవారి యాప్ తీసుకువచ్చి డ్రైవర్లకు మేలు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్మికులకు అనువైన చోట అడ్డాకు స్థలాలు కేటాయించాలని, ప్రభుత్వం ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. జనవరి 5న జరిగే సంఘర్షణ యాత్రలో పట్టణంలోని అన్ని అడ్డాలలో ఉన్న ట్రాన్స్‌కో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ అడ్డాల కార్మికులు నిరసనమెట్ల వెంకన్న, కాకి మళ్ళీ ,యాదగిరి, మల్లారెడ్డి, వెంకన్న, శ్రీశైలం, లింగస్వామి, రవి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమయ పాలన పాటించాలి

కలెక్టర్ పాటిల్ హేమంత్‌కేశవ్

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్



సూర్యాపేటకలెక్టరేట్



పెన్‌పహాడ్

ప్రజావాణికి అధికారులు తప్పక హాజరు కావాలని, సమయపాలన పాటించాలని కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ అన్నారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు.ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని, లేనిచో అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజవాణిలో వివిధ సమస్యలపై 27 దరఖాస్తులు రాగా సంబంధించిన శాఖలకు అందించామన్నారు.అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో వికలాంగుడు అందజేసిన దరఖాస్తుకు వెంటనే స్పందించిన కలెక్టర్ ట్రైసైకిళ్లు అందించాలని సంబంధితశాఖ అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ ఆదేశాల మేరకు సూర్యాపేటలోని కుడకుడ ప్రాంతానికి చెందిన ఎస్‌కె.ఖాదర్‌కు అధికారులు వెంటనే ట్రైసైకిల్ పంపిణీ చేశారుఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు, ఆర్డీవో రాజేంద్రకుమార్, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పెన్‌పహాడ్ : మన ఊరు- మనబడి కార్యక్రమంలో భాగంగా మండలంలో ఆదర్శ పాఠశాలలుగా ఎంపికైన లింగాల, తంగెళ్ళగూడెం గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ ఆకస్మికంగా సందర్శించి పనుల ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయులు సర్పంచులు, ఎస్ఎంసీ చైర్మన్లను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి కే.అశోక్, మండల విద్యాధికారి ఎస్.రవి, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంపీఓ నరేష్, ఏఈ గోపి, సర్పంచ్ మామిడి వెంకన్న, ఎస్ఎంసీ చైర్మెన్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, తదితరులు పాల్గొన్నారు.

రేపు కాసర్ల కమలమ్మ సంతాప సభ

- హాజరుకానున్న నంద్యాల, జూలకంటి

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కాసర్ల కమలమ్మ సంతాప సభ బుధవారం పట్టణంలోని బాదేగూడెం గ్రామంలో నిర్వహించనున్నారు. గత నెల డిసెంబర్ 25 ఆదివారం రాత్రి బాదేగూడెం ఆమె నివాసంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సంతాపం వ్యక్తం చేసి రెడ్ సెల్యూట్ చేశారు. అనంతరం భౌతికయాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీకి అందజేశారు. ఆమె 1929లో జన్మించి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ప్రాంతంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారు. రాచకొండ ప్రాంతంలో నాటి పోరాట యోధులు గుత్తా సీతారాంరెడ్డి, కాచం కృష్ణమూర్తి నాయకత్వంలో పనిచేశారు. రజాకర్లు జరిపిన కాల్పుల్లో గుత్తా సీతారాంరెడ్డి మరణించారు. ఆ కాల్పుల్లోనే ఆమె కూడా తీవ్రంగా గాయపడ్డారు. నాటి నుండి నేటి వరకు ఆమె కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఆమెకి ఏదుల్లా విశాలాంధ్ర, నర్మద, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కాసర్ల గౌతంరెడ్డి ఉన్నారు. వారి పేర్లు కూడా అభ్యుదయకరంగానే పెట్టింది. ఈ సంతాప సభకు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, నల్లగొండ మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నంద్యాల నర్సింహారెడ్డి, జూలకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాషం, తదితరులు పాల్గొనున్నారు.

మున్సిపాలిటీలో సమస్యలను పరిష్కరించాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం చౌటుప్పల్ సీపీఐ(ఎం) మున్సిపల్‌కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు మున్సిపాలిటీలోని సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా మాట్లాడారు. మునుగోడు ఉప ఎన్నిక సందర్భంగా రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు, రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డిలు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని కోరారు. పట్టణకేంద్రంలోని సర్వీసు రోడ్డు, పెద్దచెరువు అలుగు కాల్వ నిర్మాణం, అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ నిర్మాణాలు చేపట్టాలన్నారు. గాంధీపార్కు అభివృద్ధి, నాగులకుంట సుందరీకరణ, మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణం, వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటుచేయాలని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటుచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, ఎర్ర ఊషయ్య, జెనిగల మల్లేశం, తొర్పు నూరి మల్లేశం, ఎమ్‌డి.ఖయ్యుమ్, మదార్ పాల్గొన్నారు.



యాదవ్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-దామరచర్ల

సీపీఐ(ఎం) మాజీ నాయకులు డీ.చంద్రశేఖర్‌యాదవ్ విగ్రహాన్ని ఆయన స్వగ్రామమైన దామరచర్ల మండలంలోని తెట్టేకుంటలో సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, డబ్బికార్ మల్లేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్, పాపా నాయక్, దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలి



నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని తిరుమలగిరి మండలం మాలిపురం గ్రామంలో హజరత్ బురవుద్దీన్ షావలి దర్గాకు చెందిన వక్ఫ్‌బోర్డు భూములను కాపాడాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ జహంగీర్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ షాకీర్ హుస్సేనీలు డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు.గ్రామ సర్వే నెంబర్లు 30, 31, 115, 116, 118, 279, 68లో 47.28 ఎకరాల వక్ఫ్‌బోర్డు భూములు ఉండగా ఈ భూములు ఆక్రమణలకు గురయ్యాయన్నారు. ఆక్రమణదారులకు ధరణిలో పట్టాలు చేశారని తెలిపారు.ఈ విషయంపై గతంలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా సర్వే చేయాలని ఆదేశించారని కాని రెవెన్యూ అధికారులు సర్వే చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా సెక్రెటరీ ఎండి.అంజద్, ఎండి అఫ్జల్,ఎండి.జావిద్, అజమ్, అక్బర్, జానీ, ఇమ్రాన్ రియాజ్, ఇనాం, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా కళాకారుడు సఫ్దర్ హష్మీ ఆశయ సాధనకు కృషి చేయాలి

- ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న

నవతెలంగాణ-సూర్యాపేట



సఫ్దర్ హష్మీ ఆశయ సాధన కోసం ప్రతి కళాకారుడు కృషి చేయాలని ప్రజానాట్య మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న పిలుపునిచ్చారు.హష్మీ 33వ వర్ధంతి సందర్భంగా సోమవారం స్థానిక మల్లు వెంకట నర్సింహారెడ్డి భవనంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో హష్మీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.అణగారిన వారి హక్కుల కోసం, కార్మిక, కర్షక ఐక్యం చేయడం కోసం కళాకారులు కృషి చేయాలన్నారు.ఢిల్లీ వీధుల్లో కార్మికులకు సమ్మె చేస్తున్న సందర్భంలో అల్లాబోల్ నాటిక ప్రదర్శిస్తున్న కళాకారులపై అక్కడి రాష్ట్ర ప్రభుత్వ గుండాలు దాడి చేసి సర్దార్ హష్మీని హత్య చేశారని తెలిపారు. రెండు రోజులపాటు హాస్పిటల్లో పోరాడి మృతి చెందారని చెప్పారు.ఉన్నత చదువు చదివి ప్రొఫెసర్‌గా ఉంటూ ఢిల్లీ వీధుల్లో కార్మికుల హక్కుల కోసం,కార్మికుల ఐక్యం చేయడం కోసం అల్లా బోల్ నాటికను ప్రదర్శిస్తున్న కళాకారుల దాడులు, దౌర్జన్యాలతో ప్రజా కలలను ఎవరు ఆపలేరని పేర్కొన్నారు. ఇప్పటికీ ప్రజల గొంతుకుగా నడుస్తున్న ప్రజానాట్యమండలి తన వారసులుగా చెప్పుకుంటూ హష్మీ మరణించిన 33 ఏండ్ల నుండి ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా హష్మీ ఓపెన్ థియేటర్ పేరుతో నాటికలు ప్రదర్శిస్తూ ఆశయ సాధన కోసం ప్రతి కళాకారుడు కృషి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా అధ్యక్షులు బి.రాంబాబు, గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎల్గూరి గోవింద్,సీఐటీయూ జిల్లా నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, పట్నం జిల్లా కార్యదర్శి జె.నర్సింహారావు, పీఎన్ఎం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, నందిపాటి సతీష్, మడ్డి అంజిబాబు, నాగరాజు, అబి తదితరులు పాల్గొన్నారు.



ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 ఫిర్యాదులను ప్రజల నుండి ఆమె స్వీకరించారు. రెవిన్యూ శాఖ 20, జిల్లా పంచాయతీ అధికారి 5, విద్యాశాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా ఏరియా ఆసుపత్రి, ట్రాన్స్ కో, భువనగిరి మున్సిపాలిటీ, ఆలేరు మున్సిపాలిటీ, అటవీశాఖ, సర్వే ల్యాండ్ రికార్డ్ శాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయనారు. ఫిర్యాదులు స్వీకరించిన వారిలో కలెక్టరేటు పరిపాలన అధికారి ఎం.నాగేశ్వరచారి, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

- భక్తులకు ఉత్తరద్వారా దర్శనమిచ్చిన నరసింహుడు
- హాజరైన మంత్రులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ -యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి వేడుకలను సోమవారం వైభవంగా నిర్వహించారు.ఉదయం గరుడ వాహనంపై వైకుంఠనాదులుగా లక్ష్మీనరసింహున్ని అలంకరించి ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు దర్శనం కల్పించారు.యాదాద్రి ఆలయం సంప్రోక్షణ తర్వాత తొలిసారిగా ఉత్తర ద్వారం నరసింహస్వామి దర్శనం కల్పించడంతో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ,విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి చీఫ్ విప్ వినయ్ భాస్కర్, విప్ గొంగిడి సునీత దేవదాయ శాఖ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణారావు, ప్రభుత్వ ప్లానింగ్ కమిటీ సభ్యులు జీ నర్సింగ్ రావు ,భూపాల్ రెడ్డి ,ఎమ్మెల్యేలు చల్ల ధర్మారెడ్డి ,కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యే వేణేపల్లి చంద్రరావు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ ఎమ్మెల్సీలు భాను ప్రకాష్ రావు వైటిడిఏ వైస్ చైర్మెన్ కిషన్ రావు ఆర్డీవో భూపాల్ రెడ్డి అనువంశిక ధర్మకర్త నరసింహామూర్తి ఈవో గీతారెడ్డి పాల్గొన్నారు..

ప్రజా దర్బార్.. సమస్యకు పరిష్కారం చూపింది

- ఎమ్మెల్యే సునీతామహేందర్ రెడ్డి చొరవతో 159 మంది ఆసరా లబ్దిదారులకు ఊరట

నవతెలంగాణ- ఆలేరుటౌన్

ప్రజా దర్బార్ పరిష్కారం చూపింది. ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఎనిమిది మండలాలోని పలు గ్రామాల్లో సొంత వాహనం కలిగిన ఉన్నారనే కారణంతో పలువురు కుటుంబాల్లోని అర్హులకు ఆసరా పింఛన్ నిలిపివేశారు.దీంతో అర్హత కలిగిన అనేక మంది లబ్దిదారులు ప్రతి శనివారం ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత దృష్టికి సమస్యను తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆమె సమస్యను డీఆర్డీఓ ఉపేందర్ రెడ్డికి వివరించారు. దర్యాప్తు జరిపి అర్హులైన వారికి ఆసరా అందే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన అధికారులు విచారణ జరిపి నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో రిజక్టు అయిన 159 మంది లబ్దిదారులను గుర్తించి అర్హులుగా తేల్చారు. దీంతో వారందరికీ గత నాలుగు నెలలుగా నిలిచి పోయిన పింఛన్ నగదు రూ.13,82,496 ఆసరా లబ్ది దారుల బ్యాంకు ఖాతాల్లో సోమవారం జమ అయ్యా యి. సత్వరమే పరిష్కారం లభించడంతో లబ్దిదారులు ఆనందం వ్యక్తం చేశారు.



1.50 లక్షల ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన గవ్వల లావణ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. బాధితురాలి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్ రెడ్డి మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. లక్షా 50 వేలను మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును సోమవారం యాదగిరిగుట్ట పట్టణంలో బాధిత కుటుంబ సభ్యులకు విప్ సునీతామహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు పాల్గొన్నారు.



గుండ్లపల్లి గౌడ సంఘం అధ్యక్షునిగా ఉపేందర్ గౌడ్

నవతెలంగాణ యాదగిరిగుట్ట

గుండ్లపల్లి గౌడ సంఘం సొసైటీ నూతన అధ్యక్షునిగా గంధమల్ల ఉపేందర్ గౌడ్ ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ప్రధాన కార్యదర్శిగా సుధా గాని వెంకటేష్ ,కోశాధికారిగా ఏరుకల హెమేందర్,సలహాదారులుగా గుండు రమేష్ ,కార్యవర్గ సభ్యులుగా గడ్డమీద సంతోష్ ,బందారపు ఐలయ్య ఆరె నగేష్ పచ్చిమట్ల నరేష్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ తన ఎన్నికల సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు

రూ.2 లక్షల విరాళం

నవతెలంగాణ -బీబీనగర్

మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో గల స్వయంభు మూలవిరాట్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానం యొక్క రాజగోపురం, విమాన గోపురం పునర్నిర్మాణం కొరకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి పింగళ్ రెడ్డి 2 లక్షల రూపాయల లను విరాళంగా ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల శ్రీనివాస్ కు సోమవారం నాడు అందజేశారు, సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో గోలి పింగళ్ రెడ్డి ని పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించినారు, ఆలయ పున నిర్మాణానికి విరాళ మంద చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో బీబీనగర్ సర్పంచ్ మల్ల గారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, ఆలయ ధర్మకర్తలు అశోక్ కుమార్ గుప్తా, బూరుగుపల్లి సద్గుణ, రామాంజనేయులు యాదవ్, కూనోజు ఉప్పల చారి, డబ్బికా రాజేశ్వర్, ముడుపు రాకేష్, లక్ష్మీనారాయణ, ఆలయ పూజారులు, తదితరులు పాల్గొన్నారు.



మండల వైద్యాధికారిణిగా ఆశ్రిత

నవతెలంగాణ-నూతనకల్



మండల వైద్యాధికారిణిగా ఆశ్రిత సోమవారం బాధ్యతలను చేపట్టారు.ఆమె రెండేండుల్లఆ సూర్యాపేటలో కాంట్రాక్టు కాంట్రాక్ట్ వైద్యురాలిగా పనిచేసి రెగ్యులర్ డాక్టరుగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత వైద్య సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ విప్‌ను కలిసిన శ్రీకర్‌రెడ్డి

వతెలంగాణ-ఆలేరురూరల్



ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డిని సోమవారం వారి నివాసంలో మదర్ డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీకర్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు . ఆయన వెంట అధికార ప్రతినిధి కోటగిరి ఆంజనేయులు ,సర్పంచ్ పాండరి ఉన్నారు.

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కేతేపల్లి మండలం భీమవరం గ్రామానికి చెందిన పలువురు బీజేపీ నుండి సోమవారం ఎమ్మెల్యే చిరుమర్తి సమక్షంలో స్థానిక క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు బెంజరపు శ్రీరాములు, నాయకులు యార సైది లింగం, బెంజరపు సైదులు, ఉయ్యాల మల్సూర, బెంజరపు కృష్ణ ఉన్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన ఉయ్యాల ఎల్లమ్మకు ఎల్ఓసీ మంజురయింది. మంజూరైన రూ. రెండు లక్షల ఎల్ఓసీ పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

నకిరేకల్ వాసికి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి

నవతెలంగాణ-నకిరేకల్



జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరకులో జరిగిన ఫోటోగ్రఫీ పోటీల్లో నకిరేకల్‌కు చెందిన కొండ జానయ్యగౌడ్‌కు ఖమ్మం ఫోటో ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ నేషనల్ లెవెల్ వర్క్ షాప్‌లో జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. అదేవిధంగా తెలంగాణ స్టేట్ ఫోటోగ్రఫీ అకాడమీ గోల్డ్ మెడల్ సాధించాడు. తెలంగాణ స్టేట్ ఫోటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ విశ్వేందర్ రెడ్డి కెపిఏ ఓ చైర్మన్ రావుల సునీత , ఆంధ్ర ప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ సుధాకర్, ప్రముఖ ఫ్యాకల్టీ బండి రమణ, ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రఫీ అగర్వాల్ చేతుల మీద గోల్డ్ మెడల్ , ప్రథమ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమం లో కె.పి ఏవో అధ్యక్షులు చింతల నాగేశ్వర రావు, సెక్రటరీ నాగరాజు దేవర, ఛైర్మెన్ కోలా శ్రీనివాస్ రావు, బొమ్మల వెంకన్న పాల్గొన్నారు.

వ్యకాస రాష్ట్రకమిటీ సభ్యులుగా పిల్లుట్ల సైదులు,కత్తుల లింగస్వామి

నవతెలంగాణ-మిర్యాలగూడ





గత డిసెంబర్ 29, 30, 31 తేదీలలో ఖమ్మంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు పిల్లుట్ల సైదులు, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన వెయ్యి మంది ప్రతినిధుల మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పిల్లుట్ల సైదులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం మిర్యాలగూడ నియోజకవర్గంలో రాజీలేని పోరాటాలు చేస్తానని, ఉపాధి హామీ కూలీల సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట కూలీలకు అండగా నిలబడి వారికి కనీస సౌకర్యాలు కల్పించాలని, వారికి మెడికల్ సౌకర్యం కల్పించాలని, సంవత్సరంలో 200 రోజులు పని కల్పించాలని, కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లుట్ల ఎన్నిక పట్ల వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ బాధ్యులు కందుకూరి రమేష్‌బాబు, గోపి, హనుమంతు, పరమడాల బిక్షం, ఇంద్రపల్లి మారయ్య, పూలమ్మ అలివేలమ్మ, రాజారం, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

చిట్యాల:గత డిసెంబర్ 29 నుండి 31 వరకు ఖమ్మంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 3వ మహాసభలలో రాష్ట్ర కమిటీ సభ్యునిగా కత్తుల లింగస్వామి మూడవసారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్న రైతాంగం వ్యవసాయం చేయలేక దివాలా తీస్తుందని, పంటలకు గిట్టుబాటు ధరలు లేక ప్రభుత్వ విధానాల వలన రైతులు వ్యవసాయం చేయలేని స్థితిలో అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ క్యాలెండర్ ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బక్క శ్రీనివాస్‌చారి, జిల్లా కార్యదర్శి చిన్న వెంకన్న, మండల అధ్యక్ష, కార్యదర్శులు పాల్వాయి శ్రీనివాస్, మలిగిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, టౌన్ అధ్యక్షులు వేదశ్రీ, విజయ్ కుమార్, గిరి, హరి, బంగారు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

•రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ కోరారు. సోమవారం స్థానిక రాజీ భవన్‌లో కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. రఘువీర్‌రెడ్డి పార్టీ ప్రతిష్ట కాపాడేందుకు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చిరుమర్రి కృష్ణయ్య, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఏ. సలీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మేడ సురేందర్‌రెడ్డి, తలకోప్పుల సైదులు, ఐఎన్‌టీసీ అధ్యక్షులు చాంద్ పాషా, మున్నా, మెరుగు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు బాగా చదవాలి

నవతెలంగాణ-హాలియా



ఆడపిల్లలని బాగా చదివించాలని, 18 ఏండ్లలోపు వారు వివాహము చేసుకోవద్దని అనుముల ఎంపీపీ సుమతి పురుషోత్తం అన్నారు. సోమవారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో జరిగిన ఐసీడీఎస్, కిశోర బాలికలకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాల వలన శారీరక మానసిక పెరుగుదల ఉండదని దానివలన పిల్లలు మానసికంగా కృంగిపోవడం జరుగుతుందన్నారు. పిల్లలు కనీసం డిగ్రీ వరకు అయినా చదువుకోవాలని, ఏదో ఒక ఉద్యోగంలో సెట్ కావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ గంధం పద్మావతి, ఎంఈఓ బాలునాయక్, ప్రిన్సిపాల్ హైమావతి, ఐసిడిఎస్ సూపర్వైజర్స్ రమాదేవి, సరిత, కెజీబీవీ స్కూల్ టీచర్స్, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

8 నుండి 16 వరకు ఎంజీయూకు సంక్రాంతి సెలవులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 8 నుండి 16 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించినట్టు రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కృష్ణారావు సోమవారం సర్క్యులర్ జారీ చేశారు. పరీక్షల విభాగం, ఇతర అడ్మినిస్ట్రేటివ్ విభాగాలన్నీ యధా విధంగా పనిచేయనున్నట్టు తెలిపారు.

శివరామకృష్ణ మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మిర్యాలగూడ



భార్య ఆత్మహత్యతో మనస్తపానికి గురై సాగర్ ఎడమ కాల్వలో దూకిన గుంటి శివ రామకృష్ణ(33) మృతదేహం సోమవారం పానుగోడు రిజర్వాయర్‌లో లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...గుంటి శివ రామకృష్ణ, యామిని దంపతులు ఇందిరమ్మ కాలనీలో నివాసం ఉంటున్నారు. శివ పట్టణంలోని ఓ మీ సేవా కేంద్రంలో ఆపరేటర్‌గా, యామిని ఆధార్ కేంద్రం ఆపరేటర్‌గా పని చేస్తున్నారు. డిసెంబర్ 30న అనారోగ్య కారణంతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు డైరీలో రాసిన యామిని ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భార్య ఆత్మహత్య విషయం తెలిసిన శివ అదేరోజు బిలాపురం వద్ద సాగర్ ఎడమ కాల్వలోకి దూకాడు. మూడు రోజులుగా శవం కోసం గాలించగా సోమవారం గరిడేపల్లి మండలం పానుగోడు రిజర్వాయర్‌లో దొరికింది. హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రిలో పోస్ట్ మార్టం అనంతరం కుటుంబ సభ్యులు మిర్యాలగూడలో అంత్యక్రియలు నిర్వహించారు. తల్లి దండ్రుల మృతితో పదేండ్ల వయసున్న వారి కొడుకు యశ్వంత్ ఒంటరి వాడయ్యాడు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఏరియాస్పత్రి కాంట్రాక్ట్ వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలి

•సీఐటీయూ ఆధ్వర్యంలో సూపరింటెండెంట్‌కు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఏరియా ఆస్పత్రిలో పనిచేసే కాంట్రాక్టు వర్కర్లకు కనీస వేతనాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డబ్బికార్ మల్లేష్ కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ సమరధ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమకు తగ్గ వేతన ఇవ్వకపోవడంతో కార్మికుల ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తొలగించిన ఏఎస్ఎంలను తక్షణమే వీధిలోకి తీసుకోవాలని కోరారు. ఆరు సంవత్సరాలుగా వర్కర్లకు యూనిఫామ్ ఇవ్వడం లేదని, ఏడాదికి రెండు జతలు యూనిఫామ్ వెంటనే అందించాలని కోరారు. కార్మికులకు విశ్రాంతి ఏర్పాటు చేయాలని, వాష్ రూమ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్ వర్కర్లకు వర్తింపజేయాలన్నారు. వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ తిరుపతి రామ్మూర్తి, జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్, కేవీపీఎస్ జిల్లా నాయకులు రేమిడల పరుశురాములు, కోడిరెక్క మల్లయ్య సీఐటీయూ నాయకులు పాపిరెడ్డి, ఏరియా ఆస్పత్రి కాంట్రాక్టు వర్కర్లు భూ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రజల నుండి అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కరరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జులను స్వీకరించి వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ ముందు

•క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-పెద్దవూర



ప్రజల సమస్యలను పరిష్కరించడానికిగాను, ప్రభుత్వాలకు సలహాలు, సూచనలు అందచేసే వారధిగా నవతెలంగాణ ఎల్లప్పుడూ ముందుటుందని ఎంపీడీఓ విజయకుమారీ అన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2023 నవ తెలంగాణ తెలుగు దిన పత్రిక క్యాలెండర్, డైరీని ఎంపీడీఓ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పత్రికా రంగంలో నవతెలంగాణ పాత్ర ఎంతో గొప్పదన్నారు. ఎల్లప్పుడూ కార్మిక, కర్షక, పేదల పక్షాన ఉంటూ ప్రభుత్వాలకు, ప్రజలకు వారధిగా, ప్రజల గొంతుకగా ఉంటోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా నవతెలంగాణ మరింతగా ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ రిపోర్టర్ మూల శేఖర్ రెడ్డి, సూపరిండెంటు హఫీజ్ ఖాన్, మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు డాకూ నాయక్, సతీష్, వెంకటేశ్వర్లు, అనిల్‌కుమార్, పావని నాగిరెడ్డి, పరమేష్, రవి, యల్లయ్య లింగయ్య, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్‌రావును కలిసిన ఎలక్ట్రిసిటీ స్టోర్ వర్కర్స్

నవతెలంగాణ-నల్లగొండ



నూతన సంవత్సరం సందర్భంగా ట్రాన్స్‌కో సీఎండీ ప్రభాకర్ రావును సోమవారం తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ స్టోర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కత్తుల యాదయ్య కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు మాట్లాడుతూ ఎలక్ట్రిసిటీ స్టోర్లలో పనిచేస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహకారం అందిస్తానని హామీ నిచ్చారు. తెలంగాణ ఎలక్ట్రిసిటీ స్టోర్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు కత్తుల యాదయ్య మాట్లాడుతూ 2023లో అయిన స్టోర్ వర్కర్లను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని విజ్ఞప్తి చేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో యూనియన్ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, ఉపేందర్, యాదయ్య, యాకూబ్, మహబూబ్ అలీ, తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్లు, అధికారులతో కలిసి కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్తా, భాస్కర్‌రావు, పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు జిల్లా కలెక్టర్‌ను మర్యాధ పూర్వకంగా కలిసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో మోతిలాల్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి, డీఆర్డీఓ కాళిందిని, డీపీఆర్ఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేసిన అదనపు కలెక్టర్లు

నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో సోమవారం కలెక్టరేట్ ఉద్యోగులతో కలిసి అదనపు కలెక్టర్లు ఖుష్బు గుప్తా, భాస్కర్ రావులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారికి కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి పట్టాలివ్వాలి



నవతెలంగాణ-దేవరకొండ

ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్‌ఓ గోపిరాంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కంబాలపల్లి ఆనంద్ మాట్లాడుతూ మండలంలోని కట్ట కొమ్ము తండా గ్రామంలో 2006 లో సంఘం ఆధ్వర్యంలో భూ పోరాటాలు ఇండ్ల స్థల సమస్యలపై గ్రామంలో గుడిసె లేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేయడం వల్ల 42 మందికి ఇండ్ల స్థలాలు పట్టాలు సాధించడం జరిగిందన్నారు. ఇంకా 71 మందికి సర్వేనెంబర్ 123లో నిర్మాణం చేసుకున్న ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వని పరిస్థితి నెలకొంది తెలిపారు. ఇండ్ల నిర్మాణం చేసుకొని నివాసముంటున్న వారికి ఇండ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా సంఘం జిల్లా నాయకురాలు నిమ్మల పద్మ, ఇళ్ల స్థలాల లబ్దిదారులు నరసింహ, లక్ష్మయ్య, పరుశు రాం, బిచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా 13వ జాతీయ మహాసభలకు జిట్ట సరోజ

నవతెలంగాణ-చిట్యాలటౌన్

కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం పట్టణంలో ఈనెల 6 నుండి 9వ తేదీ వరకు జరిగే అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా)జాతీయ మహాసభలకు ఎంపికైనట్లు ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 13 వ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లా నుండి నలుగురు ప్రతినిధులు ఎంపిక కాగా, వారిలో సంఘం జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు పోలెబోయ్న వరలక్ష్మి, పాలడుగు ప్రభావతిలతో పాటు జిట్ట సరోజ, భూతం అరుణలు హాజరుకానున్నట్టు తెలిపారు. మహాసభలకు మహిళా సంఘం జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందాకరత్ హాజరై ప్రారంభ ఉపన్యాసం ఇస్తారని, దేశ వ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, భవిష్యత్తు కర్తవ్యాలు రూపొందించనున్నట్టు తెలిపారు. జాతీయ మహాసభలకు తనను ఎంపిక చేసిన ఐద్వా రాష్ట్ర, జిల్లా కమిటీలకు కృతజ్ఞతలు తెలిపారు.

సంక్రాంతికి నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-నకిరేకల్



సంక్రాంతి పండుగ సందర్భంగా నకిరేకల్ నియోజకవర్గ స్థాయిలో కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. సోమవారం క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని మండల విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వ్యాయామ విద్యా ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 9వ తేదీ నుండి 11వ తేది వరకు నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల బాలబాలికల కబడ్డీ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. నకిరేకల్ ఔట్ డోర్ స్టేడియంలో ఈ నెల 9వ తేదీన విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పోటీలను ప్రారంభిస్తారని చెప్పారు. బాల బాలికలకు వేర్వేరుగా పోటీలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన బాలికల నుండి 8 జట్లకు, బాలుర నుండి 8 జట్లకు బహుమతులను అందజేయనున్నట్టు తెలిపారు. మొదటి బహుమతి రూ. 20 వేలు, రెండో బహుమతి రూ. 15 వేలు, మూడో బహుమతి రూ. 10 వేలు, నాలుగో బహుమతి రూ 8 వేలు, ఐదు, ఆరు, ఏడు, ఎనిమిదో జట్లకు రూ. 5 వేల చొప్పున బహుమతులను అందజేయనున్నట్లు తెలిపారు. ముగింపు వేడుకలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో అధికారులు పాల్గొన్నారు.



మన ఊరు -మనబడి పనులను పర్యవేక్షించిన డీఈఓ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని నోముల గ్రామ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు - మన బడి కార్యక్రమం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం జిల్లా విద్యాధికారి బిక్షపతి సందర్శించారు. జరుగుతున్న పనులు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. డీఈఓ వెంట ఎంఈఓ ఎం. నాగయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓ. వీరయ్య, ఉపాధ్యాయులు కే .నవీన్ రెడ్డి, సిహెచ్. శ్రీనివాస్, సిహెచ్. ఉదయశ్రీ ఉన్నారు.

తడకమల్లలో యువకుడి హత్య

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో యువకుడు హత్య జరిగింది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..తడకమల గ్రామానికి చెందిన జంగాల సుధాకర్ (28) సూర్యాపేట జిల్లాలోని పీవీసీ పైపుల కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాడు. సొంత గ్రామమైన తడకములకు నూతన సంవత్సర సందర్భంగా వచ్చాడు. ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో తోటి మిత్రులైన ఎర్ర నాగరాజు, ఎర్ర బానులతో కలిసి బస్టాండ్ సెంటర్లో మాట్లాడుతుండగా తక్కెలపాడు గ్రామానికి చెందిన చిటికెల మల్సూర్ అటుగా వెళుతూ సుధాకర్‌ను అసభ్య పద జలంతో పలకరించాడని తెలిపారు. ఎందుకు తిడుతున్నావని ప్రశ్నించగా నిన్ను చంపేస్తానని బెదిరిస్తూ పక్క సందుకు వెళ్లిపోయాడని చెప్పారు. అతనితో గొడవ ఎందుకులే అని సుధాకర్ అతడు స్నేహితులు వాటర్ ట్యాంక్ వైపు వెళుతుండగా వెనుక నుంచి వచ్చిన మల్సూర్ మిషన్ భగీరథ వైపుతో వెనుక నుంచి బలంగా కొట్టాడని తెలిపారు. దీంతో సుధాకర్ స్పృహ కోల్పోయాడని తోటి స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు సుధాకర్‌ను అంబులెన్స్‌లో మిర్యాలగూడకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి జంగాల నర్సమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్మూర్తి తెలిపారు.

రేపు నందికొండకు మంత్రి జగదీశ్‌రెడ్డి రాక

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలోని కమలా నెహ్రూ దవాఖానలో సుమారు 70 లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన డయాలసిస్ కేంద్రం ప్రారంభోత్సవానికి ఈనెల 4వ తేదీన విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి రానున్నట్టు దవాఖాన సూపరింటెండెంట్ భాను ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుమారు 70 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రంలో మొత్తం 5 యూనిట్లను ఏర్పాటు చేశామని, ఒక్కొక్క యూనిట్‌కు నలుగురి చొప్పున డయాలసిస్ చేయవచ్చని పేర్కొన్నారు.



ఘనంగా వైకుంఠ ఏకాదశి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నూతన సంవత్సరం తర్వాత మొదటి సోమవారం జరిగే వైకుంఠ ఏకాదశి వేడుకలు మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. ఆయా దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని అవంతిపురం శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి సరస్వతిదేవి దేవాలయంలో అగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయ్ సింహారెడ్డి దంపతులను ఆలయ కమిటీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వామి దేవాలయం చైర్మెన్ డాక్టర్ శరత్ బాబు, కుక్కడపు రామ్మూర్తి, జయశంకర్, డాక్టర్ ప్రశాంత్, బొప్పన రామకోటేశ్వరరావు, రాంబాబు, శ్రీనివాస్, సహకార చైర్మెన్ రామకృష్ణ, చెమట మదర్ యాదవ్, చిట్టిబాబు నాయక్, సర్పంచ్ వెంకన్న, పద్మయ ఎంపీటీసీ సురేష్, సుజాత తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి పేదలకు గొప్ప వరం

నవతెలంగాణ-చింతపల్లి

కల్యాణ లక్ష్మి పేదలకు గొప్ప వరమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన తవిటి సుగుణమ్మకు కళ్యాణ లక్ష్మి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గొల్లపల్లి ఉప సర్పంచ్ నక్కనమోని ప్రేమలత పరమేష్, దెంది వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సభా స్థలిని పరిశీలించిన ఎమ్మెల్యే కూసుకుంట్ల

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని నేడు ప్రారంభించడానికి వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి హాజరవుతున్నడంతో సభాస్థలని మునుగోడు శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో కొండల రావు, జిల్లా ఫైనాన్స్ కమిటీ మెంబర్, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ జగన్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, డిప్యూటీ తాసిల్దార్ తారకరామన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూర శంకర్, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, బీఆర్ఎస్ విద్యార్థి నేత దామెర బీమనపల్లీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు, బ్యాంకు చైర్మెన్ పందుల యాదయ్య, మరగొని వెంకటయ్య, పందుల పాండు, రాములు, రజాక్, యాదగిరి, శేఖర్ గౌడ్ కృష్ణారెడ్డి, నాగిరెడ్డి,యాదయ్య, డాక్టర్ రాజేష్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మన ఊరు- మనబడి పనులు నాణ్యతగా చేయాలి

నవతెలంగాణ-నార్కట్ పల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మన ఊరు మనబడి పనులను నాణ్యతగా చేయాలని ఎల్లారెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, కేవీపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు దండు రవి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దండు నాగరాజు, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ఆమనగంటి గోపి డిమాండ్ చేశారు. శనివారం ఆ పాఠశాలలో జరిగిన ఘటనపై కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాలలో మంజూరైన నిధులు, చేస్తున్న పనులను వారు పరిశీలించారు. స్లాబ్ పిచ్చులు ఊడి గాయాలైన వారికి ఆ గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ ఒక్కొక్కరికి 1000 రూపాయలు చొప్పున 3000 రూపాయలు వైద్య ఖర్చులకోసం ఇచ్చారు అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మధ్యాహ్న భోజన ఏజెన్సీకి రెండువేలు ఇచ్చారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మంజూరులో లేకపోయినప్పటికీ కాంట్రాక్టర్ అదనంగా గదిలో పనులు చేయించారని , స్లాబ్ కు సాంకేతిక పరమైనటువంటి నిబంధనలు పాటించకపోవడంతోనే స్లాబ్ పిచ్చులు ఓడిపోయాయని పేర్కొన్నారు. పై అధికారులకు ఇట్టి విషయంపై నివేదిక సమర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమాడగొని సైదులు విద్యార్థుల తల్లిదండ్రులు అశోక్ రెడ్డి, నాగరాజు దండు రామలింగయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు



ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టాలి

నవతెలంగాణ-అర్వపల్లి

రాష్ట్రంలో ఏడేండ్లుగా పదోన్నతులు, బదిలీలు లేవని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.సయ్యద్ అన్నారు. మండలపరిధిలోని తిమ్మాపురంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భోజన విరామసమయంలో టీఎస్‌యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్-2023ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వెంటనే ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించి సాధారణ బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పాఠశాలల్లో పరిశుభ్రతకు స్కామ్‌ఇంజన్లను నియమించి పాఠశాలల పరిశుభ్రతకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి.బాలాజీ, మండల ఉపాధ్యక్షులు కే.శీనయ్య, ఎస్.విజిత, మండల నాయకులు వర్దెళ్ళి.కృష్ణ,ఎన్.వెంకన్న, కే.నర్సయ్య, డి.చాంప్లు,బింగి.శ్రీనివాస్,సీహెచ్.రవీందర్,కె.వెంకన్న,ఎల్.సైదులు, ప్రశాంతి, సునంద, అలీ పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నవతెలంగాణ-2023 క్యాలెండర్‌ను మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు తన సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుదినం జనస్వరం అనే క్యాప్షన్‌తో దినదినాభివృద్ధితో ముమ్ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నవ తెలంగాణ పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు, నవతెలంగాణ చందాదారులకు, సిబ్బందికి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పూజలు

నవతెలంగాణ-చివ్వెంల



మండలంలోని చందుపట్ల గ్రామంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ అలివేల్ మంగ సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు.చివ్వెంల పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు కుటుంబసమేతంగా పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామ పుర వీధుల గుండా తిప్పుతూ భక్తులకు దర్శనం కల్పించారు.అనంతరం సుధీర్‌రావు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి రోజున వెంకటేశ్వరస్వామి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు.దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిత్యపూజలు జరిపిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయిల కృష్ణ, దేవాలయకమిటీ చైర్మెన్ ముద్దావెంకన్నయాదవ్, కార్యదర్శి కలగానివెంకన్న, వైస్‌చైర్మెన్ మర్రు పూర్ణచందర్‌రావు, కోశాధికారి శిగ శ్రీను, ఆలయపూజారులు నాగరాజుచారి, మధు ప్రజ్వల్, పొనుగోటి శ్రీధర్‌రావు, వెంకన్న, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవం

నవతెలంగాణ-నేరేడుచర్ల





నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్ నూతనకార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆ క్లబ్ డిస్ట్రిక్ట్ కేబినెట్ కోశాధికారి రాచకొండ విజయలక్ష్మీ సోమవారం తెలిపారు.నూతన అధ్యక్షురాలుగా వీరవెల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా పోలిశెట్టి సంధ్య, కోశాధికారిగా యాగా భాగ్యలక్ష్మీ ఎన్నికైనట్టు తెలిపారు. ఎన్నికలకు న్యాయనిర్ణేతగా రీజినల్ చైర్మెన్ రాయపూడి భవాని హాజరయ్యారు.త్వరలో పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎంపిక చేస్తామన్నారు.

గ్రామాలలో ఇంటి పన్ను 100 వసూలు చేయాల్సిందే

- డీఎల్‌పీఓ సాంబిరెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల



గ్రామాల్లో ఇంటిపన్ను 100 శాతం వసూలు చేయాలని డీఎల్‌పీఓ సాంబిరెడ్డి అన్నారు. మండలపరిధిలోని పాచ్యానాయక్‌తండాలో సోమవారం ఆయన పర్యటించి మాట్లాడారు. గ్రామంలో ఇంటి పన్ను 100శాతం పూర్తి చేయాలన్నారు.క్యాష్ బుక్ రాయకుండా చెక్ పేమెంట్ చేయొద్దన్నారు.పల్లె ప్రకృతివనాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. గ్రామాలలో ఎంపీఓ పరిశీలన చేసిన వెంటనే తప్పక మార్పు రావాలన్నారు.ప్రతి 30 రోజుల లోపల తప్పనిసరి పంచాయతీ కార్యదర్శి గ్రామపంచాయతీ సమావేశం నిర్వహించాలని, కోరం లేకపోతే మరుసటి రోజు తప్పనిసరిగా సమావేశం నిర్వహించాలని తెలిపారు.అన్ని రికార్డ్స్ అప్‌డేట్ నిర్వహించాలన్నారు.ఇంటి పన్నులు నెల ఆఖరి వరకు 100శాతం వసూలు చేయాలని సూచించారు.ఆన్‌లైన్‌లో చేయించాలన్నారు.ఆన్‌లైన్ రశీదులు ఎంటర్ చేయాలన్నారు.ఆన్‌లైన్‌లో ప్రోగ్రెస్ కౌంట్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గోపి,పంచాయతీ కార్యదర్శి మధు, పంచాయతీ సిబ్బందిగ్గొన్నారు.

సంచారజాతుల పేదలకు ఉచితంగా షుగర్ పరీక్షలు

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలకేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం లయన్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కన్నా పరుశరాములు జన్మదిన సందర్భంగా సంచార జాతుల పేదలు 30 మందికి ఉచిత షుగర్ పరీక్షలు చేశారు.25 మందికి దుప్పట్లు పంపిణీ నిర్వహించారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ గవర్నర్ పరుశరాములు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు మరువలేని వన్నారు. అనంతరం వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయితా శ్రీనివాస్, సురేష్‌కుమార్, లయన్స్ సభ్యులు లక్ష్మణ్, గణేష్, సోమేష్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలే దేశానికి ఆదర్శం: ఎమ్మెల్యే

నవతెలంగాణ-మునగాల

సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే దేశానికే ఆదర్శంగా నిలిచాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం మండలంలోని గణపవరం గ్రామంలో బీఆర్‌ఎస్ శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో బీఆర్‌ఎస్ చేపడుతున్న అభివృద్ధిపనులకు ఆకర్షితులై ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు.అందరూ కలిసికట్టుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే 30 మందికి గులాబీకండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలో దాతల సహకారంతో ఆసరాపింఛన్‌భవన్, పల్లె దవాఖాన భవనాలను ప్రారంభించారు.అంతకుముందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా బరాఖత్‌గూడెం వెంకటేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విజయనర్సింహారావు, ఎంపీపీ ఎలకబిందు నరేందర్‌రెడ్డి, మునగాల పీఏసీఎస్ చైర్మెన్ కందిబండసత్యనారాయణ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అజయ్‌కుమార్, మండల అధ్యక్షులు తొగరు రమేష్,సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు లింగారెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ,ఎలకా వెంకటరెడ్డి, గౌని శ్రీ నివాస్‌యాదవ్, సత్యనారాయణరెడ్డి, ముత్తయ్య,జితేందర్,ప్రసాద్‌రెడ్డి,గన్నానర్సింహారావు, వీరబాబు, బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని గోపిరెడ్డినగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వర్‌రావు అన్నారు.సోమవారం పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో నల్గొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నిధులు రూ.5లక్షలతో నిర్మిస్తున్న డ్రయినేజీనిర్మాణపనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.వార్డులో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.మురుగునీరు రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా డ్రయినేజీనిర్మాణపనులు చేపడుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, పవన్, నవీన్, మహానందరెడ్డి, చల్లా శ్రీను, రవీందర్‌రెడ్డి, సలీం, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలి

నవతెలంగాణ-మోతె



ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్లు చేపట్టాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం మండలంలోని సిరికొండజెడ్పీహెచ్‌ఎస్‌లో ఆ సంఘం 2023 క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.చాలా కాలం నుండి లేకపోవడంతో ఉపాధ్యాయులు నిరుద్యోగులు నిరుత్సాహానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే ప్రమోషన్లు బదిలీలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌వోటీటీ కన్వీనర్ డీలాలు, మండల ప్రధాన కార్యదర్శి దామోళ్ళ నరేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీను,మండల ఉపాధ్యక్షులు కె.సాయి ,శ్యామ్, కోశాధికారి డి.శ్రీనివాస్, ఎస్.లక్ష్మీనారాయణ, కాంప్లెక్స్ కన్వీనర్ బీమారయ్య, కోకన్వీనర్ ఆర్.కృష్ణ, ఎం.చిత్తరంజన్, శ్రీనివాస్‌చారి,బి.పద్మ, ఉషారాణి పాల్గొన్నారు.

పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని బ్రిడ్జి అన్నారం కాంగ్రెస్ గ్రామఅధ్యక్షులు బంటు శేఖర్ ఇటీవల మరణించగా ఆయన చిత్రపటానికి టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగ రావు పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన ఇసుకపల్లి రమణయ్య రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స చికిత్స పొందుతుండగా ఆయన్ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోణం వెంకన్న, నకిరేకంటి దేవయ్య, నకిరేకంటి వెంకన్న, పాల్గొన్నారు.

మట్టపల్లి ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తా

- నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహా ఆలయఅభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తున్నానని ఎంపీ నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.సోమవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఉత్తమ్ సతీమణి కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి స్వామివారిని



దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆలయం మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు.తాను ఎమ్మెల్యేగా, ఎంపీగా ఏ పదవిలో ఉన్నా ఆలయఅభివృద్ధికి పెద్దపీట వేశానన్నారు. ఆలయం పులిచింతల ముంపునకు గురికాకుండా రూ.10 కోట్లతో రెండు కరకట్టలు నిర్మించామన్నారు.రెండు తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కృష్ణానదిపై రూ.50 కోట్లతో వంతెన నిర్మించిన విషయాన్ని గుర్తుచేశారు.ఈప్రాంతంలో బీడు భూములను సాగులోకి తెచ్చేందుకు రూ.100 కోట్లతో ఎత్తిపోతలపథకాలు నిర్మించిన ఘనత తనదేనన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూక్యా మంజీ నాయక్,సీనియర్ నాయకులు సామలశివారెడ్డి,బూరుగడ్డ సింగల్ విండో చైర్మెన్ దొంగరి వెంకటేశ్వర్లు, రామిశెట్టి అప్పారావు,సక్రునాయక్, సైదులు,ఒంటిపులి శ్రీనివాస్,పాలకవీడు ఎంపీపీ గోపాల్,బాబు,మహాలక్ష్మీ, కుక్కడపు మహేష్, భాస్కర్‌నాయక్,ఎంఎంయాదవ్, హుజూర్‌నగర్ కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి,శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నృసింహుని దర్శించుకున్న కోదాడ ఎమ్మెల్యే

వైకుంఠ ఏకాదశి సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహున్ని దర్శించుకున్నారు.ఈసందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆశీర్వచనాలు అందజేశారు.వీరివెంట మఠంపల్లి, కోదాడ ఎంపీపీలు ముడావత్ పార్వతి,చింతా కవిత, జెడ్పీటీసీ జగన్‌నాయక్,మాజీ ఎంపీపీలు



ఎం.కొండానాయక్,కుమ్మరి కుంట్లలక్ష్మీవెంకటనారాయణ,రామారావు తదితరులు ఉన్నారు.

వేలాదిగా తరలొచ్చిన భక్తులు




వైకుంఠ ఏకాదశి సందర్భంగా మట్టపల్లి లక్ష్మీనారసింహుని ఆలయానికి వేలాదిగా భక్తులు తెల్లవారుజామునుండే తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారిని పురవీధులలో ఊరేగించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు,చెన్నూరి విజయకుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండనవీన్,అర్చకులు శ్రీనివాసాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభచార్యులు,నరసింహమూర్తి, శ్రీనాథశర్మ,మహాదేవశర్మ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ క్యాలెండర్-2023 ఆవిష్కరణ

నవతెలంగాణ-పాలకవీడు

మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్-2023ను తహసీల్దార్ శ్రీదేవి, ఎస్సై సైదులుగౌడ్, ఎంపీఓ దయాకర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్, వైస్ చైర్మెన్లు సత్యనారాయణరెడ్డి, మాట్టేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంతప్రకాష్, సర్పంచులు భోగాల వీరారెడ్డి, బీఆర్‌ఎస్ మండల నాయకులు తీగల వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తీగల శేషిరెడ్డి, ఎంపీటీసీ దొంగల వెంకటయ్య, ఏఈఓ వెంకటేష్, పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షుడు గుండా భిక్షపతి, వడ్డే సైదయ్య, అందే వెంకటేశ్వర్లు, యాదా ఈశ్వరయ్య, కత్తి దానయ్య, మరియదాసు, పాత్రికేయులు ప్రశాంత్, చంటి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని పత్రికకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.వార్తలను నిష్పక్షపాతికంగా, వాస్తవికతకు దగ్గరగా అందిస్తూ పాఠకులకు దగ్గర అవ్వాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు ఆకాంక్షించారు.



నాగునాయక్‌కు తోటిమిత్రుల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-సూర్యాపేట

మండలంలోని గుడితండాకు చెందిన ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ మాజీ అధ్యక్షుడు ధరావత్ నాగునాయక్‌కు తోటిమిత్రులు సోమవారం ఆర్థికసాయం అందజేశారు.స్థానిక ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నాగునాయక్‌కు రూ.31,500 అందజేసి స్నేహబంధాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా తోటిమిత్రులు మాట్లాడుతూ 2002 నుండి 2004 వరకు ఎస్‌ఎఫ్‌ఐ సూర్యాపేట డివిజన్ మాజీ అధ్యక్షుడిగా పనిచేసి విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు.ప్రస్తుతం అనారోగ్యంతో, ఆర్థికఇబ్బందులతో బాధపడుతుండడంతో తోటి విద్యార్థి ఉద్యమ మిత్రులుగా తాము చలించి ఆర్థికసాయం అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ మాజీ జిల్లా కార్యదర్శి కొలిశెట్టి యాదగిరిరావు,పూర్వ విద్యార్థి నాయకులు, సూర్యాపేట జెడ్పీటీసీ జీడిభిక్షం, కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ,ప్రెస్‌క్లబ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వజ్జె వీరన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఊట్కూరు సైదులు, ఎస్‌ఎఫ్‌ఐ సూర్యాపేట డివిజన్ మాజీ కార్యదర్శి పిడమర్తి అబ్రహం,కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి,పట్నం జిల్లా కార్యదర్శి జిల్లపల్లి నరసింహారావు,పీఎస్‌ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, వ్యవసాయకార్మిక సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి చినపంగి నర్సయ్య,తుంగతుర్తి ఎస్‌ఎఫ్‌ఐ మాజీ డివిజన్ అధ్యక్షులు రామకృష్ణ,గుడితండా సర్పంచ్ ధరావత్ వీరన్న,బచ్చలకూరి సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



కీసర పుష్పకు నివాళులు

నవతెలంగాణ-సూర్యాపేట

గుండెపోటుతో అకాల మృత్యువాత పడిన బీఆర్‌ఎస్ పట్టణ ఆర్గనైజింగ్ సెక్రెటరీ కీసర వేణుగోపాల్‌రెడ్డి మాతృమూర్తి పార్థివదేహానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి దంపతులు ఘనంగా నివాళులర్పించారు.సోమవారం స్థానిక 17వ వార్డులో వేణుగోపాల్‌రెడ్డి నివాసానికి వెళ్ళిన మంత్రి దంపతులు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం తెలిపారు.మంత్రి వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జెడ్పీటీసీ జీడిభిక్షం, గండూరి ప్రకాష్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ ఉన్నారు.

మున్సిపల్‌కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామానుజులరెడ్డి

- మర్యాదపూర్వకంగా మంత్రి, కలెక్టర్‌ను కలిసిన కమిషనర్
- పూలబొకేలతో స్వాగతం పలికిన పలువురు కౌన్సిలర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

మున్సిపల్ కమిషనర్‌గా పెద్దబల్లి రామానుజులరెడ్డి సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.అనంతరం ఆయన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని, కలెక్టర్ హేమంత్‌కేశవ్‌పాటిల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు అందజేశారు.అనంతరం మున్సిపల్ కార్యా లయంలో పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు,సిబ్బంది కమిషనర్‌కు పూలబొకేలు అందజేసి స్వాగతం పలికారు.అనంతరం రామా నుజులరెడ్డి మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డి సూచనలు,మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కౌన్సిలర్లు, ఉద్యోగులు,సిబ్బంది సహకారంతో పట్టణాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో రామానుజులరెడ్డికి పలువురు కౌన్సిలర్లు, ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భాషా, అన్నెపర్తి రాజేష్, రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, అనంతుల యాదగిరి, బత్తుల లక్ష్మీజానియాదవ్, సుంకరి అరుణరమేష్, ధరావత్ రవి,మున్సిపాలిటీ అధికారులు ఈఈ జీకేడీ.ప్రసాద్, మేనేజర్ మున్వర్ అలీ,శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,టీపీఓ శైలజ, ఆర్‌ఓ జ్ఞానేశ్వరి, ఎండి.గౌసుద్దీన్, ఎస్‌ఎస్‌ఆర్.ప్రసాద్, శివరాంరెడ్డి, అజీముద్దీన్, మనోజు పాల్గొన్నారు.




సీఎంకేసీఆర్‌కు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-తుంగతుర్తి



నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆశిస్తూ,భగవంతుడు ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందం, విజయం,ఆరోగ్యం ప్రసాదించాలని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023లో బీఆర్‌ఎస్ దేశంలో సంచలన విజయాలు సాధించబోతుందని జోష్యం చెప్పారు.

మిషన్ భగీరథ నీళ్లు ఏవి?

- పది రోజులుగా సరఫరా కానీ మంచినీళ్లు
- ఇబ్బందుల్లో తండాప్రజలు
- పట్టించుకోని అధికారులు
- ఖాళీ బిందెలతో నిరసన

నవతెలంగాణ-చివ్వెంల



ఇంటింటికి శుద్ధ జలాలను అందించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చింది.అన్ని ఆవాసాలకు శుద్ధమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే కొందరు అధికారుల తీరుతో ఈ పథకం అబాసుపాలవుతుంది.మిషన్ భగీరథ అధికారులు ప్రతిఇంటికి నల్లా కలెక్షన్ ఇచ్చినప్పటికీ భగీరథ నీళ్లను సరఫరా చేయడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు.నీటి కోసం గిరిజనులు అల్లాడుతున్నారు.బిందెడు నీళ్ల కోసం అష్టకష్టాలు పడుతున్నారు.మండలపరిధిలోని పాచ్యనాయక్‌తండాకు మిషన్ భగీరథ నీళ్లు రాక పది రోజుల నుండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ ధరావత్ రవి అధికారుల పనితీరుపై మండిపడ్డారు.సోమవారం పాచ్యానాయక్‌తండాలో స్థానిక మహిళలు, యువకులతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది రోజుల నుంచి తండాకు మిషన్ భగీరథ నీరు రావడంలేదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పిన కాని సమస్యలు పరిష్కరించడంలో విఫలమవుతున్నారని అధికారుల పనితీరుపై ఆయన మండిపడ్డారు.తండాలో నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.గ్రామపంచాయతీ బోర్లు ఉపయోగించుకుంటే కొంతవరకు నీటికష్టాలు పోయేవి కానీ అధికారులు గ్రామపంచాయతీ బోర్లు ఉపయోగించవద్దని చెప్పడంతో ప్రజల నీటికష్టాలు తీర్చలేక పోతున్నామన్నారు.పండుగ సందర్భాల్లో మిషన్ భగీరథ నీళ్లు రాక తండాప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మిషన్ భగీరథ నీళ్లు అందించాలి

ధరావత్ బుజ్జి-పాచ్యానాయక్‌తండా

తండాకు మిషన్‌భగీరథ నీళ్లు రావడం లేదు.ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు.నీళ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం.ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని తండాలో నీటి కష్టాలు లేకున్నా మిషన్ భగీరథ నీళ్ల సకాలంలో సరఫరా చేయాలి.

నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నాం

ధరావత్ లలిత పాచ్యానాయక్ తండా

మిషన్ భగీరథ నీళ్లు రాక చాలా ఇబ్బందులు పడుతున్నాం. రోజంత పొలం పనులకు పోయి సాయంత్రం ఇంటికి వచ్చే సరికి నీళ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.

అధికారులు పట్టించుకోవాలి

సర్పంచ్ ధరావత్ రవి-పాచ్యానాయక్‌తండా



మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి తండా ప్రజలకు మిషన్ భగీరథ నీటిని అందించాలి. ప్రభుత్వ లక్ష్యం ప్రతి ఇంటికి స్వచ్ఛమైన శుద్ధమైన నీరు అందే విధంగా కృషి చేయాలి.



మెరుగైన వసతులు కల్పించాలని వినతి

నవతెలంగాణ- ఆలేరుటౌన్



మండల కేంద్రంలోని రెడ్డిగూడెం వద్ద ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరుతూ ఎస్ఎఎస్‌యూఐ మండల, పట్టణ కమిటీల ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ పమేలా సత్పతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుంకరి విక్రమ్, ఆలేరు టౌన్ అధ్యక్షులు ఎండి జావేద్, మండల వైస్ ప్రెసిడెంట్ కోటగిరి లక్ష్మణ్, జిల్లా మైనారిటీ సెల్ సెక్రెటరీ ఎండి మక్సుద్ పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మోటకొండూర్



మండలంలోని నంచారి పేట గ్రామానికి చెందిన నిరుపేద గంధమల్ల భిక్షపతి కూతురు భవానికి పైచదువులకోసం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య రూ.40వేల చెక్కును అందజేసారు. ఈ సందర్భంగా యువతి కుటుంబ సభ్యులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.



ధర్నాకు తరలిన సర్పంచులు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

సర్పంచుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నాకు యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండల సర్పంచులు వెళ్తుండగా అరెస్టుచేశారు. అనంతరం విడుదలైన వారు ఇందిరాపార్కు వద్ద ధర్నాకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో భువనగిరి సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, కునూరు ఎంపీటీసీ పాశం శివానంద్, వీరవల్లి సర్పంచ్ కల్పన శ్రీనివాస్ చారి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ ఉన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...సీఎం దిష్టిబొమ్మ దహనం

కాంగ్రెస్ పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడానికి నిరసిస్తూ సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను సోమవారం జిల్లా కేంద్రంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్, కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లు పడిగెల రేణుక ప్రదీప్, ఈరపాక నరసింహ, ఖైరంకొండ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు భాస్కర్ నాయక్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ముత్యాల మనోజ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఎడ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేత

నవతెలంగాణ -మోటకొండూర్

మండల కేంద్రానికి చెందిన లివంగ సునీతకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంసహాయనిధి చెక్కు రూ.40 వేలను సోమవారం రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు భూమండ్ల అయిలయ్య, మాజీ వైస్ ఎంపీపీ బాల్ద లింగం అందజేశారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, మాజీ ఉప సర్పంచ్ బొట్ల నరసింహ,యూత్ ప్రధాన కార్యదర్శి దడిగే మధు, కీర్తి గోపాల్, కంకల బీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

పాలడుగులో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని వినతి

నవతెలంగాణ-మోత్కూరు



మండలంలోని పాలడుగు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్సీ స్టూడెంట్ హస్టల్ ఆర్గనైజేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంపెల్లి రాజ్ కుమార్ సోమవారం కలెక్టర్ పమేలాసత్పతి, గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ లకు వినతిపత్రాలు అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులను, స్కావెంజర్ ను నియమించాలని, పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని, తొలిమెట్టు, స్నేహిత బోధన ప్రోగ్రాం ఏర్పాటు చేయాలని కోరారు.

కలెక్టర్ సన్మానించిన రేషన్ డీలర్లు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ప్రమేలా సత్పతిని , అడిషన్ కలెక్టర్ భూపాల్ రెడ్డి, అదనపు కలెక్టర్ దీపక్ తివారి లను వారి చాంబర్లలో సోమవారం రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎలగల రాజయ్య ఆధ్వర్యంలో కలిసి పూల బోకేతో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మన్నే యాదగిరి, జిల్లా కోశాధికారి ఉమా దర్శన్ రెడ్డి, మండల అధ్యక్షులు గంగాదేవి మహేష్, డీలర్లు నారాయణరెడ్డి, పిట్టల అశోక్, ఊత రమేష్, మహిళా డీలర్ అమృతమ్మ పాల్గొన్నారు.

రిపోర్టర్లను పరామర్శించిన నాయకులు

నవతెలంగాణ-మోత్కూరు

టీయూడబ్ల్యూజే హెచ్- 143 యూనియన్ జిల్లా నాయకుడు, మోత్కూరు రిపోర్టర్ గుంటి అయిలయ్య తండ్రి రామనర్సయ్య, మోటకొండూర్ మండలం సికింద్రనగర్ కు చెందిన జిల్లా స్టాఫర్ మత్యాస్ భార్య రాజేశ్వరి ఇటీవల మృతి చెందగా సోమవారం ఆ యూనియన్ జిల్లా నాయకులు జూకంటిఅనిల్, దుడుక రామకృష్ణ, కేతావత్ తిరుపతినాయక్, కురిమిళ్ల రాజు వారిని పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు ప్రదీప్ శర్మ, ఆ యూనియన్ నాయకులు వంగ నర్సింగరావు, కూరెళ్ల వెంకట్, ఈదునూరి కృష్ణ, గౌలికార్ యుగంధర్, కూరెళ్ల విష్ణు, మోత్కూరు రమేష్, అవిశెట్టి యాదగిరి పాల్గొన్నారు.

వార్డు అభివృద్ధే లక్ష్యం

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 11వ వార్డు అభివృద్ధే తన లక్ష్యమని వార్డు కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు తెలిపారు. సోమవారం వార్డులో నిర్వహిస్తున్న సీసీ డ్రైన్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 20 లక్షల రూపాయల నిధులతో వార్డులో సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణాలు చేపడ్తామన్నారు. వార్డులో ఉన్న సమస్యలు అంచెలంచెలుగా పరిష్కరిస్తామని తెలిపారు.



గుంతలు పూడ్చివేత

నవతెలంగాణ -వలిగొండ రూరల్

నల్లగొండ -భువనగిరి ప్రధాన రహదారిపై మాందాపురం మూలమలుపు వద్ద ఏర్పడిన గుంతలను అక్కంపల్లి సర్పంచ్ గుడిసె రాజేశ్వరి నరసింహ గ్రామపంచా యతీ సిబ్బంది సహకారంతో పూడ్చి వేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ కేశ బోయిన శ్రీనివాస్, యాదయ్య పాల్గొన్నారు.



జిల్లా న్యాయాధికార సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బాల భాస్కర్ రావు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవాదికార సంస్థ ఆధ్వర్యంలో అందించే ఉచిత న్యాయ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్ వి. బాల భాస్కర్ రావు కోరారు. సోమవారం జిల్లా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా న్యాయ సేవాదికార సంస్థను ప్రారంభించారు. అంతకుముందు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యాలయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉజ్జల్ బుయాన్ , తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ పి. నవీన్ కుమార్ , హై కోర్ట్ న్యాయమూర్తుల సమక్షములో తెలంగాణ వ్యాప్తంగా వర్చ్యువల్(ఆన్ లైన్) పద్ధతిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి. బాల భాస్కర రావు, ఇన్‌చార్జి కార్యదర్శి , ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కె. దశరథ రామయ్య, న్యాయమూర్తులు, ప్రభుత్వ న్యాయవాది ఎన్. అంజయ్య, జిల్లా కోర్టు పీపీ .జి.శ్రీనివాస్ రెడ్డి, భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు బి. కేశవ రెడ్డి, కార్యదర్శి పి.రాంరెడ్డి న్యాయవాదులు, బాలల సంక్షేమ శాఖ చైర్మెన్ జయశ్రీ, సభ్యులు ఎర్ర శివరాజ్, కూనగళ్ళ మల్లేశం, పారా లీగల్ వాలంటీర్లు కొడారి వెంకటేష్, కానుగంటి శ్రీశైలం, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్‌రెడ్డిని కలిసిన ఆయిల్ ఫెడ్ చైర్మెన్



నవతెలంగాణ-మోత్కూరు

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వ్యవసాయశాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావులను సోమవారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్, బీఆర్ఎస్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డికి రాష్ట్రంలో ఆయిల్ ఫామ్ సాగు, ఖమ్మం జిల్లాలో నూతనంగా ప్రారంభించిన ఆయిల్ ఫామ్ మొక్కల పంపిణీ వివరాలను చైర్మెన్ రామకృష్ణారెడ్డి వివరించారు. ఆయన వెంట ఆయిల్ ఫెడ్ ఎండి.సురేందర్, జీఎం సుధాకర్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ తిరుమలేష్ రెడ్డి ఉన్నారు.

దాన గుణం కలిగి ఉండడం మనిషి పరిపూర్ణతకు నిదర్శనం



నవతెలంగాణ -రామన్నపేట

సమాజంలో దాన గుణం కలిగి ఉండడం మనిషి పరిపూర్ణతకు నిదర్శనమని గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ ప్రజా ప్రతినిధులు అప్పం రామేశ్వరం, మిర్యాల భాస్కర్, రాపోలు నరసింహ అన్నారు.సోమవారం మండలంలోని సిరిపురం గ్రామంలో గ్రామానికి చెందిన తెలంగాణ సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గురుకుల పాఠశాలల మాజీ అసిస్టెంట్ సెక్రెటరీ రాపోలు నర్సయ్య, ఆయన అన్న కుమారుడు రాపోలు శ్రీకాంత్ వారి తల్లిదండ్రులు, పూర్వీకులు రాపోలు రాజయ్య, రాపోలు సత్తమ్మ రాపోలు రాములు, రాపోలు రమేష్ బాబు ల జ్ఞాపకార్థం వారి ఆధీనంలో ఉన్న సుమారు రూ.20 లక్షల విలువ చేసే 325 చదరపు గజాల ఇంటి స్థలాన్ని (భూమిని) హెల్త్ సెంటర్ నిర్మాణం కోసం దానం చేశారు. పత్రాలను సర్పంచ్ లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్ ద్వారా గ్రామస్తుల సమక్షంలో హెల్త్ సిబ్బందికి దస్తావేజులను అందజేశారు. భూదాత రాపోలు నర్సయ్య మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగిన, జన్మనిచ్చిన గ్రామాన్ని మరువొద్దని కన్న తల్లి లాంటి గ్రామానికి తమ స్థలాన్ని దాన రూపంలో బహూకరించే అవకాశం వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం స్థల దాతలను ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పున్న జగన్మోహన్, పున్న వెంకటేశం, ఉప సర్పంచ్ దాసిరెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి, రాపోలు పుండరీకం, రాపోలు స్వామి, గోసిక చక్రపాణి, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, గోవర్ధన్ చారి, జెల్ల శ్రీనివాస్, కూనూరు ముత్తయ్య, నన్నూరి నర్సిరెడ్డి, పోలపాక కృష్ణ, సంగిశెట్టి సత్యనారాయణ, ఏ.యన్.ఎం శ్యామల, కూనూరు రాజయ్య ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

జాంబ్ర మఠాన్ని పునరుద్ధరించాలి

నవతెలంగాణ -ఆలేరురూరల్



దేశంలోనే ఎక్కడలేని 18 మఠాలు గల కొలనుపాకలోని తొమ్మిదవ శతాబ్దం నాటి జాంబ్ర మఠాన్ని పునరుద్ధరించాలని పురావస్తు పరిశోధకుడు ఇండియా ఫౌండేషన్ సీఈవో శివనాగిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో సోమేశ్వర స్వామి దేవాలయం పునరుద్ధరణలో పనుల పర్యవేక్షణలో భాగంగా ఆయన సందర్శించి మాట్లాడుతూ గర్భాలయ అర్ధ పాండవుల లో రాష్ట్ర కూట శైలిలో నిర్మించిన ఆలయం శిఖరం శిథిలావస్థకు చేరిందన్నారు. దానిని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సోమయ్య స్వామి ,గంగాధర చంద్ర, రాజశేఖర్ పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య పరామర్శ

నవతెలంగాణ - రాజాపేట



మండలంలోని నమిలే గ్రామంలో బాషాబోయిన మల్లేశం, బుడిగే జంగాల కాలనీలో అన్రాశి ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబాలను ఆలేరు పీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య సోమవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. జంగాల కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ గౌడ్, సిలువేరు బాలరాజు, రామ్ చందర్, ఎర్రోళ్ల బాబు తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ

నవతెలంగాణ -బీబీనగర్

మండల పరిధిలోని జమీలాపేట్, బట్టుగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం నాడు ఎంపీపీ యెర్కల సుధాకర్ గౌడ్ పరిశీలించినారు, సందర్భంగా ఆయన అధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గోరకంటి బాలచందర్, సర్పంచులు గగ్గెలపల్లి మాధవి పురుషోత్తం రెడ్డి, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలో కొల్లూరు గ్రామంలో శివరాత్రి ఉప్పలయ్య అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాన్ని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి పరామర్శించి సోమవారం 50 కిలో బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీ పాల్ రెడ్డి, మాజీ పాల సెంటర్ చైర్మన్ దశరథ, వార్డు మెంబర్ మహేందర్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా డైరీ , క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని, అందరికీ నాణ్యమైన, సమానమైన, గుణాత్మకమైన విద్య అందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి కే నారాయణరెడ్డి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మిర్యాల దామోదర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఏ వెంకటాచారి, జిల్లా కార్యదర్శిలు కే రాజగోపాల్, ఈ సరోజ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జీవీ రమణ రావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు జి బాలయ్య జిల్లా గ్రీవెన్స్ సెల్ కన్వీనర్ బి.నర్సిరెడ్డి, ఎస్.విజయలక్ష్మి, కే.వెంకన్న ఎజి సుదర్శన్ రెడ్డి , ఫారుక్ పాల్గొన్నారు.

రామన్నపేట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో టీఎస్ యూటీఎఫ్ 2023 నూతన సంవత్సర క్యాలెండర్, స్టిక్కర్, డైరీలను ఎంపీడీవో జలంధర్ రెడ్డి, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 13, 14 లలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో జరగనున్న టీఎస్ యుటిఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలకు అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, సిరిపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రాజు, మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, ఉపాధ్యక్షులు టేకుల మల్లారెడ్డి, సీనియర్ నాయకులు కె. లలిత, పి.శ్రీవాణి తదితరు ఉపాధ్యాయ పాల్గొన్నారు.



మండలంలోని మునిపంపుల స్కూల్ కాంప్లెక్స్‌లో టీఎస్ యూటీఎఫ్ సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఆ స్కూల్‌ప్రధానోపాధ్యాయులు జి.సురేశ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కంచి రవికుమార్ మాట్లాడుతూ ఈనెల 13, 14 లలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ లో జరగనున్న 5వ రాష్ట్ర మహాసభలకు అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మట్టా రెడ్డి, ఉపాధ్యక్షులు కే సోని, ఎస్. కృష్ణయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపంపుల ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, గీత, విజయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్యశాల తనిఖీ

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని ప్రభుత్వ ఏరియాస్పత్రిని సోమవారం మున్సిపల్ చైర్మెన్ ఎన్నబోయిన ఆంజనేయులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని రకాల వసతులు కల్పించే విధంగా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేయబోతున్న డయాలసిస్ సెంటర్ ఏర్పాట్ల పనులను పరిశీలించారు. సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్‌ను పనుల విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ డయాలసిస్ సెంటర్ ను రెండు మూడు రోజుల్లోగా ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆస్పత్రి సూపరిటెండెంట్, తదితరులు ఉన్నారు.

వికలాంగులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని వినతి

నవతెలంగాణ- భువనగిరిరూరల్



అర్హులైన ప్రతి వికలాంగునికీ డబుల్ బెడ్రూమ్ ఇల్లు కేటాయించాలని, ఇండ్ల కేటాయింపులు 5శాతం వాటా కల్పించాలని కోరుతూ వికలాంగుల హక్కుల జాతీయ వేదిక అధ్యక్ష కార్యదర్శులు స్వరూపంగా ప్రకాష్, వనంఉపేందర్ సోమవారం కలెక్టర్‌కు జిల్లా కలెక్టర్ కు అందజేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హుల ఎంపిక జాబితాలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, అందులో వికలాంగులకు అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన వికలాంగులకు ఐదు శాతం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

35వ రోజుకు దీక్షలు

నవతెలంగాణ -భువనగిరిరూరల్

బస్వాపూర్ రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బి ఎన్ తిమ్మాపురం గ్రామస్తుల రిలే నిరాహారదీక్షలు సోమవారం35వ రోజుకు చేరుకున్నాయి. 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్క యువతి యువకులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, ఉప సర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి, ఆటో యూనియన్ అధ్యక్షులు జిన్న క్రిష్ణ, జిన్న నర్సింహ, పిన్నం ఉప్పలయ్య, దంతురి వెంకటేష్, జిన్న శంకరయ్య, ఉడుత మల్లేష్, తోటకూర కృష్ణ , నల్లమస జహంగీర్ , నకిరెకంటి శ్రీను పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయాలని రాస్తారోకో

నవతెలంగాణ -భువనగిరిరూరల్



విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సోమవారం పట్టణకేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోది రాందేవ్ విద్యార్థులకు ఫీజులు విడుదల చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తున్నదన్నారు. వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా కన్వీనర్ వనగంటి వెంకటేష్ యాదవ్, కుర్ర సంతోష్ నాయక్, మేరావత్ దత్తు, రాజేష్ గౌడ్, శివ, మానస, నికిత, రాజేశ్వరి, ఉదయ్ శ్రీ, బాలాజీ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుఅందజేత

నవతెలంగాణ-అడ్డగుడూర్



మండలంలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన దామెర్ల కోటయ్యకు ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సహకారంతో మంజూరైన రూ. 60 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎంపీపీ దర్శనాల అంజయ్య, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, పీఏసీఎస్ చైర్మెన్ పొన్నాల వెంకటేశ్వర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పోగుల నర్సింహ రెడ్డి,మందుల కిరణ్, చిప్పలపెల్లి నరేందర్, కురెళ్ళ పరమేష్, పొన్నాల భాస్కర్, పొన్నాల సైదులు,కొమ్ము ,సైదులు, మరియు నకిరేకంటి శీను, తదితరులు పాల్గొన్నారు.

పూర్ణగిరిలో ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



మండలంలోని నమత్ పల్లి గ్రామంలో స్వయంబు శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి పూర్ణ గిరి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పూర్ణగిరి ఆలయంలో శ్రీ సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారు వైకుంఠ ద్వార దర్శనమిచ్చారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, నారసింహ ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్, ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, ధర్మకర్తలు కంబాలపల్లి మంగమ్మ ఆంజనేయులు, జిట్ట చంద్రారెడ్డి, స సూర్పంగ సత్తమ్మ, పబ్బతి జంగయ్య, యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన పెరిమెల్లి శ్రీధర్ గౌడ్ ముక్కెర్ల సతీష్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ సునీతకు సన్మానం

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి సోమవారం ఆమె నివాసం వద్ద మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, వస్పరి నర్సమ్మ దంపతుల ఆధ్వర్యంలోశాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, చిమ్మి శివమల్లు, ఆలేటి అనిల్, ముదిగొండ శ్రీకాంత్, మన్నె సంతోష్ పటేల్, బింగి.గణేష్, దాసరి నాగరాజు పలువురు పాల్గొన్నారు.

మొక్కలు పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందాం

నవతెలంగాణ-చివ్వెంల

మొక్కలను పెంచి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎంపీపీ గోపి అన్నారు. సోమవారం మండలపరిధిలోని తిరుమలగిరి(జి) గ్రామ పంచాయతీలోని కమ్యూనిటీ ప్లాంటేషన్‌ను పరిశీలించారు.అనంతరం స్థానిక సర్పంచ్ కంచర్ల నిర్మల గోవిందరెడ్డితో కలిసి మొక్కలకు ఎరువులు వేసి మాట్లాడారు.వారివెంట పంచాయతీ కార్యదర్శి కోటిరెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు.

మంత్రికేటీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

నవతెలంగాణ-మఠంపల్లి

మంత్రికేటీఆర్ నియోజకవర్గ పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య కోరారు.సోమవారం మండలముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సైదిరెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఈనెల 6న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడానికి వస్తున్న మంత్రి పర్యటనకు కార్యకర్తలు,నాయకులు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముడావత్ పార్వతి, అశోక్, రవీందర్, మట్టయ్య, ఎల్లావుల నాగయ్య, పాండునాయక్, పల్లె సుధాకర్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులోని సన్నిధానం నిర్వాహకులు శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సుమారు 400 మంది అయ్యప్పస్వాములు అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాంసింగ్,సూర్యరెడ్డి, కందిబండ మోహన్‌రంగా, గురుస్వామి, పట్టా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

మండల కేంద్రంలో సోమవారం బీరప్ప గుడి అయ్యప్పలు 3న శబరి మల్లై యాత్రకి వెళ్తున్న సందర్భంగా పురస్కరించుకొని స్వాములకి ఇరుముడి బిక్షకి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య క్వింటల్ బియ్యం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు చిన్నం. రాజు, తోట.రాము, రేగోటి.నాగేష్, ఎర్రం. ప్రశాంత్ రెడ్డి, పుప్పాల. రాజకుమార్, మామిడాల. రాజు, ఆలేటి. చిట్టి బాబు, జంగ. సుకృత్ యాదవ్, పవన్, యాట శేఖర్, గుజ్జ నరేష్, దోమట. శ్రీధర్, చిన్నం. అజయ్, పుప్పాల భాస్కర్, సాయి, రాము, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం రెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో సమస్యలు పరిష్కరించాలని ఎన్ ఎస్‌యుఐ మండల అధ్యక్షులు సుంకరి విక్రం అన్నారు. సోమవారం కలెక్టర్ పమేలా సత్పతికి ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. .ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంపౌండ్ వాల్ సౌకర్యం లేదని విద్యార్థిని విద్యార్థులకు తాగడానికి మంచినీరు కూడా లేదన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఎన్ ఎస్ యు ఐ టౌన్ ప్రెసిడెంట్ జావిద్, మండల వైస్ ప్రెసిడెంట్ కోటగిరి లక్ష్మణ్ ,జిల్లా మైనార్టీ సెల్ సెక్రటరీ మక్బుల్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లా కేంద్రంలో జర్నలిస్టులతో జరిగిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరసింహులు, జిల్లా కార్యదర్శి పోతంశెట్టి కరుణాకర్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మరాటి రవి, జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ మెంబర్ వెలిమినేటి జహంగీర్, పట్టణ కార్యదర్శి ఎం డి జమాలుద్దీన్, నాగరాజు, మల్లేశం, చరణ్, ఇసాక్, లక్ష్మీనారాయణ, బుగ్గ శ్రీనివాస్, కుమార్, కిషన్, శివకుమార్, రాజు లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కౌన్సిలర్

నవ తెలంగాణ -ఆలేరుటౌన్

ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యురాలు గొంగిడి సు నీత మహేందర్ రెడ్డిని సోమవారం ఆమె నివాసం వద్ద 10వ వార్డు కౌన్సిలర్ కందుల శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు మొర్తాల రమణారెడ్డి లు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫయాజ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

'అరుణకిరణాలు' పుస్తకావిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన కవయిత్రి రాపోలు అరుణాస్వామి రచించిన అరుణకిరణాలు (సమస్యా పూరణలు) పుస్తకాన్ని సోమవారం మండలంలోని సిరిపురం గ్రామ రామాలయంలో గ్రామ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, ఎంపీటీసీ బడుగు రమేష్, రాపోలు నర్సయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవయిత్రిగా అరుణాస్వామి రాణి ంచడం సిరిపురం గ్రామానికి రాష్ట్రస్థాయిలో సాహితీ పరంగా మంచి గుర్తింపు వస్తుందన్నారు.అనంతరం అరుణాస్వామిని గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పున్న జగన్మోహన్, రాపోలు నరసింహ, అప్పం రామేశ్వరం, మిర్యాల భాస్కర్, పున్న వెంకటేశం, దాసిరెడ్డి శ్రవణ్, కూనూరు ముత్తయ్య రాపోలు పుండరీకం, రాపోలు స్వామి, గోసిక చక్రపాణి, బల్గూరి అంజయ్య, అంబటి మల్లారెడ్డి, గోవర్ధన్ చారి, జెల్ల శ్రీనివాస్, నన్నూరి నర్సిరెడ్డి, బోలపాక కృష్ణ,సంగిశెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



రవాణా రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-నేరేడుచర్ల

రవాణారంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ మండలకన్వీనర్ నీలా రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని జాన్‌పహాడ్ రోడ్డులో గల ఆటో యూనియన్ సభ్యులతో కలిసి రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర రాష్ట్ర జీపుజాతాకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు.రాష్ట్రంలో 12 లక్షల మందికి పైగా పనిచేస్తున్న రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు లేదని, ఫలితంగా వీరు చిన్న ప్రమాదం జరిగి గాయపడినా, అంగవైకల్యం పొందినా, అనారోగ్యం పాలైనా సహాయం అందదన్నారు. ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఆలిండియా కమిటీ 2006లో అప్పటి ప్రధానికి ఇచ్చిన వినతిపత్రం మేరకు వివి గిరి నేషనల్ ఇనిస్టిట్యూట్ సంస్థ రవాణా రంగ కార్మికుల్లో అధ్యయనం చేసి 1200 పేజీల నివేదికను 2007లోనే ప్రభుత్వానికి నివేదిస్తూ దేశవ్యాప్తంగా సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని, ప్రతి కార్మికునికి పనిచేస్తున్న చోటే ఆ సంక్షేమపథకాలు అమలు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు.ఇందుకు అవసరమైన నిధులను ఎలా సమకూర్చుకోవాలో కూడా సూచించి15 ఏండ్లవుతున్నప్పటికీ నేటికీ ఆ నివేదిక అమలుకు నోచుకోలేదన్నారు.కేరళ రాష్ట్రంలో అక్కడి ప్రభుత్వం సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమానికి పాటుపడు తున్న దన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు ఎస్‌కె.సైదా, మట్టయ్య, నాగరాజు, బద్రి, నవీన్‌రెడ్డి, అంజి, బాలు తదితరులు పాల్గొన్నారు.

అనాథలకు అన్నదానం

నవతెలంగాణ-రామన్నపేట

నీర్నెముల గ్రామానికి చెందిన ముత్యాల కిషన్ భార్య ముత్యాల ప్రవళిక రెండేండ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె జ్ఞాపకార్థం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని అనాథాశ్రమంలో సోమవారం ప్రవళిక వర్ధంతి సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిషారియా ఫౌండేషన్ మీడియా ఇంచార్జి ముత్యాల రమేష్, చిప్పలపల్లి రామచంద్రం, సుర్వి శివ, తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకిలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-రామన్నపేట

ఈ నెల5 నుండి మండలంలోని వెల్లంకి గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ వెనక మైదానంలో ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్లు ఆవనగంటి మహేష్, బలికే రాజేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల3 లోపు ఆసక్తిగల క్రీడాకారులు తమ టీం పేర్లను నమోదు చేసుకోవాలని, ఎంట్రీ ఫీజు వెయ్యి రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ప్రతిరోజు రెండు మ్యాచులు ఉంటాయని, మ్యాచ్ ప్రారంభానికి 30 నిమిషాల ముందే టీం సభ్యులు సిద్ధంగా ఉండాలన్నారు. లీగ్ మ్యాచ్లు, 10 ఓవర్లు ఉంటాయన్నారు. ప్రథమ బహుమతి కింద రూ. 20,016, ద్వితీయ బహుమతి కింద రూ. 10,016 నగదు బహుమతి ఇవ్వబడు తుందన్నారు. ఈ క్రికెట్ సంబరాలను గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపీటీసీలు ఎర్రోళ్ల లక్ష్మమ్మ నరసింహ, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కూరెళ్ళ నరసింహ చారి ప్రారంభిస్తారని వారు తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9951936107, 7095636713 లలో సంప్రదించాలని తెలిపారు.



క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఎంపీటీసీ బత్తుల నరేందర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంతి నాగరాజు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెండ్యాల నాగరాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుకు కిష్టయ్య ,కోశాధికారి అనిల్ కుమార్ ,సహాయ కార్యదర్శి సురేష్ ,వార్డు సభ్యులు సాయికుమార్ ,రాములు, లక్ష్మణ్, బిక్షపతి ,ఆంజనేయులు ,వీరస్వామి ,రాజు ,మల్లేష్ ,శ్రీను ,దశరథ తదితరులు పాల్గొన్నారు.

బోధన అభ్యసన సామగ్రి ప్రదర్శన

నవతెలంగాణ-మోతె

తొలిమెట్టు మండల స్థాయిలో బోధన అభ్యసన మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు మండల విద్యాధికారి గోపాల్‌రావు సోమవారం ఒక ప్రకటన తెలిపారు ఈ టిఎల్ఎం మేళాలో ప్రతి ఉపాధ్యాయుడు తెలుగు గణితము ఆంగ్లము పరిసరాల విజ్ఞానానికి సంబంధించిన ఉపాధ్యాయులు టీఎల్ఎం తయారుచేసి ప్రదర్శించనున్నట్టు పేర్కొన్నారు.

రాష్ట్రంలో పోలీసు రాజ్యం

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేకుండా పోయిందని,రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు.సోమవారం సర్పంచుల నిధుల,సమస్యలపై టీపీసీసీ పిలుపుమేరకు ధర్నాచౌక్ వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి హాజరుకాకుండా కాంగ్రెస్ నాయకులను,యువజన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు.సర్పంచులకు తెలియకుండా రూ. వేలకోట్లు దారి మళ్లించారని, ఎనిమిదేండ్లవుతున్నా అమరవీరుల స్థూపం పూర్తికాలేదని ఆరోపించారు.ప్రజా సమస్యలపై ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలిపే అధికారం సర్పంచులకు లేకుండా పోయిందన్నారు.రాష్ట్రంలోని సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరపున పోరాడుతామన్నారు.ఈ కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ మిట్టగడుపుల అనోక్, వీరబోయిన గంగరాజు, ఉప్పుల రాంబాబు,మాచర్ల అనిల్, సందు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

నిధుల విడుదల విషయంలో నిర్లక్ష్యం వీడాలి

సూర్యాపేటరూరల్ : సర్పంచులకు నిధులు విడుదల చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పీఏసీఎస్ డైరెక్టర్ గట్టు శ్రీనివాస్,డీసీసీబీ మాజీ డైరెక్టర్ ముదిరెడ్డి రమణారెడ్డి అన్నారు.సర్పంచుల నిధుల విడుదల, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంపై టీపీసీసీ రేవంత్‌రెడ్డి పంచాయతీ రాజ్ సంఘటన్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం హైదరాబాద్‌లో ఇందిరా పార్కు వద్ద జరగాల్సిన ధర్నాకు సూర్యాపేట మండలం నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు మద్దతుగా వెళ్తుండగా వారిని సూర్యాపేట రూరల్ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.అరెస్టయిన వారిలో కాంగ్రెస్ నాయకులు నరేట్ల సోమయ్య, పాముల మల్లేష్, డి.శ్రీనివాస్, పి.మల్లయ్య, పి.ఎల్లయ్య, పి.నాగరాజు, ఒర్సు సీతారాములు, పి.సోమయ్య, ఎస్.రాజశేఖర్, కె.లింగయ్య, వి.సైదులు, ఎస్.మహేష్‌తో పాటు పలువురు ఉన్నారు.

మహిళా సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మునగాల

మండలంలోని నరసింహులగూడెంలో సోమవారం టాస్కా మహిళా గ్రామ కమిటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల విద్యాసాగర్ సమక్షంలో ఏ కగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన టాస్కా మహిళా సంఘాలు ఏర్పాటు చేసేందుకు సంఘం మండలఅధ్యక్షులు ఆరె రామకృష్ణారెడ్డి ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. సంఘంలో సభ్యులుగా చేరేందుకు మహిళలను ఆయన చైతన్యపర్చడం అభినందనీయమన్నారు.జిల్లా టాస్కా కమిటీ తరపున ఆయన్ను అభినందించారు.అనంతరం టాస్కా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్ష ఉపాధ్యక్షులుగా మారం ఉదయమ్మ, జూలకంటి భద్రమ్మ, ప్రధానకార్యదర్శిగా చిర్రాలక్ష్మమ్మ వెంకటయ్య, సహాయ కార్యదర్శిగా ఉయ్యాల సక్కుబాయమ్మ,ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కొప్పుల లక్ష్మమ్మ, కోశాధికారిగా పెద్ది నాగమ్మ, మరో 12మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

డీటీఎఫ్ జిల్లా స్థాయి సెమినార్‌ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

జిల్లా కేంద్రంలో నేడు నిర్వహించనున్న డీటీఎఫ్ జిల్లాస్థాయి సెమినార్‌ను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆనందభాస్కర్ కోరారు.సోమవారం మండలంలోని జలపురం జెడ్పీహెచ్ఎస్‌లో ఆ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గుడిపాటినరేష్, జి.వెంకటేశ్వర్లు, ఉమారాణి, రవికుమార్, హుస్సేన్, ప్రధానోపాధ్యాయులు అశోక్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శాలివాహన కులాన్ని బీసీ(ఏ)లో చేర్చాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

శాలివాహన కులాన్ని బీసీఏలో చేర్చి ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలను అందించాలని శాలివాన సంఘం మున్సిపాలిటీ శాఖ అధ్యక్షులు పాలబిందెల సుభాష్ కోరారు.సోమవారం మున్సిపల్ కేంద్రంలో జరిగిన శాలివాహన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.కుమ్మరులకు, వృత్తికి సంబంధించిన ఆధునిక పరికరాలను ప్రభుత్వం అందించాలని, శాలి వాహన కులాన్ని బీసీఏలో చేర్చాలని కోరారు. కుమ్మరి మట్టికి సంబంధించి చెరువులు కేటాయించాలని కోరారు. అనంతరం శాలివాహన సంఘానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం మున్సిపల్, ఉపాధ్యక్షులు పాలబిందెల శేఖర్, ప్రధాన కార్యదర్శి పాలబిందెల రవి, కోశాధికారి పాలబిందెల మహేష్, సహాయ కార్యదర్శి పాలబిందెల వెంకన్న, ప్రచార కార్యదర్శి పాలబిందెల కుమార్, గౌరవ సలహాదారులు పాలబిందెల మల్లయ్య, యాదగిరి, కార్తీక్, హోటల్ సోమయ్య, పాలబిందెల శ్రీనివాస్, లైబ్రరీ సోమయ్య, పాలబిందెల వెంకటేశ్వర్లు, ఆత్మీయ అతిథిగా సీపీఐ మేడ్చల్ జిల్లా శాఖ కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్, ఉప్పలయ్య, యాదగిరి, నాగరాజు, లింగయ్య , సోమయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నాంపల్లి



టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌లను సోమవారం నాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కులు- బాధ్యతలు రెండు నేత్రాలుగా భావిస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం నిబద్ధతగా కొట్లాడుతున్న సంఘం టీఎస్‌యూటీఎఫ్ అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతుల రూపకల్పన జరుగుతుందని, ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, నాంపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే. సంజీవరావు, ముష్టిపల్లి ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ నక్క చంద్రశేఖర్, ఈద శేఖర్, టీఎస్ యుటీఎఫ్ నాంపల్లి అధ్యక్షులు సిలువేరి నారాయణ, ప్రధాన కార్యదర్శి జంపాల అనిల్‌కుమార్, ఉపాధ్యక్షులు పున్న కృష్ణయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రౌతు సత్తయ్య మృతి బాధాకరం

నవతెలంగాణ- చింతపల్లి



చింతపల్లి మండలం కుర్మేడు గ్రామానికి చెందిన రౌతు సత్తయ్య మృతి బాధాకరమని దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం రౌతు సత్తయ్య మృత దేహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, వర్గాల సర్పంచ్ రవి, కుర్మేడు ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, అండేకార్ అశోక్, నాదిరి రమేష్, చాంద్ పాషా, జగన్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం నేరడ గ్రామంలోని శ్రీ ఆండాలు శ్రీ ఆల్వార్ల సహిత శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి (ముక్కోటి ఏకాదశి) ఉత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు ముఖ్యంగా మహిళలు మంగళ హారతులతో దేవాలయమునకు విచ్చేసి పెరుమాండ్ల ఉత్తర ద్వార దర్శనం గుండా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్త బృందం అధ్యక్షులు ముషం రామస్వామి, గుర్రం బిక్షం, ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి లక్ష్మయ్య, సంయుక్త కార్యదర్శి, కేబుల్ టీవీ శ్రీనివాస్, కోశాధిపతి ఆనందం కృష్ణయ్య, చెరుపెల్లి గోవర్ధన్, మిరియాల వేణు, వెంకన్న, సత్యనారాయణ పాల్గొన్నారు.

కోలాట బృందం మహిళలకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి



మండలంలోని కేతపల్లి గ్రామంలో నూతనంగా కోలాటం నేర్చుకున్న 30 మంది మహిళలకు సోమవారం బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కోరె యాదయ్య చీరలను బహుకరించారు. ఈ సందర్భంగా మహిళలు ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరె హేమలత, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు పెరికేటి జగన్, పల్స సైదులు, శంకర్, రవి, ఆంజనేయులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.



విచారణ జరిపించాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం కుంకుడు చెట్టు తండా గ్రామ పంచాయతీలో జరుగుతున్న అవక తవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని గ్రామస్తులు సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పంచాయతీలో గత ఎనిమిది నెలలుగా గ్రామ సభలు, నాలుగు నెలల నుంచి పంచాయతీ సమావేశాలు నిర్వహించడం లేదని తెలిపారు. సర్పంచ్ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని ఆరోపించారు. గ్రామ సభలు నిర్వహించకుండానే బిల్లులు ఎలా పాస్ అవుతున్నాయని ప్రశ్నించారు. కార్యదర్శి సర్పంచ్ అందు బాటులో ఉండక పోవడం తో సమస్యలు ఎవరికి చెప్పుకోవాలలో తెలియని స్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలల కొకసారి గ్రామ సభలు,ప్రతి నెల జరుగ వలసిన సమావేశాలు జరుడం లేదని ఆరోపించారు. గ్రామ సభలు నిర్వహించకుండా నిధులను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో రమావత్ సక్కునాయక్, హనుమ నాయక్, లాలూ నాయక్, బాలు నాయక్, మధు నాయక్, గ్రామస్తులున్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

నవతెలంగాణ-పెద్దవూర

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు సోమవారం ఇందిరా పార్కు వద్ద జరుగనున్న మహా ధర్నాకు వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా సాగర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల నాగరాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 35 వేల కోట్ల రూపాయల నిధులను దొంగ చాటుగా వేరే అకౌంట్లకు బదిలీ చేసిందని తెలిపారు. ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నాకు వెళుతున్న మమ్మల్ని అరెస్టు చేయడం సిగ్గు చేటన్నారు. అరెస్టు అయిన వారిలో
కాంగ్రెస్ నాయకులు సల్ల హనుమంత్‌రెడ్డి, నియోజకవర్గ యువజన నాయకులు మేకల శ్రీకాంత్, బాస్ నాయక్ ఉన్నారు.

తిరుమలగిరి సాగర్ : మండలంలో పలువురు కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణలో గ్రామపంచాయతీలకు కేటాయించిన నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తున్నతీరును నిరసిస్తూ రాజీవ్ గాంధీ పంచయతీరాజ్ సంఘటన్ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో ఇందిరాపార్కు వద్ద ధర్నాకు పిలుపు నిచ్చిన నేపథ్యంలో తిరుమలగిరి నుండి ధర్నాకు వెలుతున్నారన్న సమాచారంతో కాంగ్రెస్ నాకులను ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో మండల వర్కింగ్ ప్రసిడెంట్ కలసానీ చంద్రశేఖర్, మండల యూత్ అధ్యక్షుడు అనుముల అంజి, బాలునాయక్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

కొండమల్లేపల్లి :కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వనమల రేవంత్‌రెడ్డి మహాధర్నా పిలుపు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు కూడా తరలి వెళ్లకుండా సోమవారం పోలీసులు


చిట్యాలటౌన్

సర్పంచ్లను హౌస్ అరెస్ట్ చేసి స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సర్పంచులు గడ్డం శ్రీరాములు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రేవంత్‌రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీ పైన కక్ష కట్టి కక్ష పూర్వకంగానే ఉద్యమాలను ఆపేందుకోసం పోలీసుల చేత కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను ముందస్తు అరెస్టులు చేశారన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్లు ఇస్లావత్ రాకేష్ నాయక్, పంది రుద్రమ్మ శ్రీను, రమావత్ రవి నాయక్, కార్యకర్తలు వెంకటేష్ తదితరులు ఉన్నారు.

కేతపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమానికి వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం సరికాదని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి అన్నారు. కేతేపల్లిలో ధర్నాచౌకి వెళ్లకుండా కాంగ్రెస్ నాయకులను బుధవారం అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో జిల్లా కాంగ్రెస్ నాయకులు వెంకట నరసయ్య యాదవ్, జల్లా కార్యదర్శి కోట పుల్లయ్య, యువ నాయకులు నకిరేకంటి కిరణ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు భయ్య ముత్తయ్య, జటంగి మల్లయ్య ఉన్నారు.

చిట్యాలటౌన్ : రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిలుపులో భాగంగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామ పంచాయతీలపై అనుసరిస్తున్న మొండివైఖరికి నిరసనగా ఇందిరా పార్క్ వద్ద చేపట్టిన ధర్నా కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, జడల చిన్న మల్లయ్య, బోడ శ్రీనివాస్ ,కందాటి రమేష్ రెడ్డి , గంగాపురం లింగస్వామి, జంపాల వెంకన్న, జనపాల్ నరేష్, కర్రె శంకర్, రుద్రవరం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ధర్నా పిలుపుమేరకు సోమవారం మర్రిగూడ మండలంలోని కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరి పంగి శ్రీనివాస్, ఎండి. ఇబ్రహీం శ్రీను నాయక్, పల్లె నరసింహ, బండి హనుమంతు, బేత వెంకటేష్, పంతంగి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనకే పరిమితమైన బంజారా భవన్

నవతెలంగాణ-పెద్దవూర

హలియా పట్టణంలో బంజారాలకు ఏర్పాటు చేస్తున్న బంజారా భవన్ శంకుస్థాపనకే పరిమితమైందని లంబాడి హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సక్కునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని హాలియా పట్టణ కేంద్రంలో ఉప ఎన్నికల అనంతరం గిరిజనులకు బంజారా భవన్‌ను కట్టిస్తామని హామీ ఇచ్చి గిరిజన ఓట్లను దండుకున్నారని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గిరిజనుల కోసం గిరిజన బందు ఇస్తానని చెప్పి ఇప్పటివరకు దాని ప్రస్తావనే లేదని వెంటనే గిరిజనులకు గిరిజన బందు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వెంటనే బంజారా భవన్ నిర్మాణ పనులు ప్రారంబించాలని లేని పక్షంలో గిరిజనులంతా ఏకతాటికి కొచ్చి కార్యాచరణ ప్రకటించాల్సి వస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వాలా నాయక్, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యలయంలో సోమవారం ఎంపీడీఓ విజయకుమారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిబ్బంది, కార్యదర్శులుఅక్కడికి వచ్చిన ప్రజలు వైభవంగా జరుపుకొన్నారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు అభిమానులు, స్నేహితులు పండ్లు, స్వీట్లు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేశారు. దీంతో కార్యాలయం ఆవరణ నూతన శోభ సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ హఫీజ్ ఖాన్, మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు డాకూ నాయక్, సతీష్, వెంకటేశ్వర్లు, అనిల్ కుమార్, పావని నాగిరెడ్డి, పరమెష్, రవి, యల్లయ్య, లింగయ్య, కోట అంజి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్న సీఎం కేసీఆర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



సీఎం కేసీఆర్ స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాడని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత విమర్శించారు. హైదరాబాదులోని ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా నేపథ్యంలో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులను అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ సోమవారం నల్లగొండలోని క్లాక్ టవర్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ బీసీ, ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీలపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్, జిల్లా నాయకులు సుంకిరెడ్డి వెంకట్‌రెడ్డి, పుట్ట కోటయ్య, చర్లపల్లి గౌతమ్, నాంపల్లి నరసింహ, రాజు, సైదులు, షరీఫ్, జహంగీర్, జోగు వెంకటేశ్వర్లు, అజయ్, రమేష్, మహేందర్, జంజీరాల గిరి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి త్రాగు నీరు

నవతెలంగాణ-చింతపల్లి

మిషన్ భగీరథ ద్వార ప్రతి గ్రామానికి, ఇంటికి సురక్షిత తాగునీటిని అందిస్తున్నట్టు బీఆర్‌ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండల పరిధిలోని గొడుకొండ్ల, ప్రశాంతపురి, గొల్లపల్లి విరాట్ నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్ పనులకు ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగిరథ పథకాన్ని చేపట్టిందని, భవిష్యత్తులో తాగు నీటి ఇక్కట్లనేవి లేకుండా ఉండేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంతున్నారని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలోని గ్రామాలలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపటనున్నట్లు ఆయన తెలిపారు.వేసవిలో గ్రామాలలో నీటి ఎద్దడి తొలగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్, చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, స్థానిక సర్పంచ్లు కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, కేతావత్ బంగారి జగన్‌నాయక్, దార్ల విశ్వనాథం, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, బీసీ సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, ఆలయాల కమిటి చైర్మెన్లు మల్లోజు జగన్‌చారి, కాశగోని యాదయ్య, గ్రామశాఖ అధ్యక్షులు ఆకుతోట నర్సింహా, బీఆర్‌ఎస్ నాయకులు మాస భాస్కర్, కొండూరు శ్రీనివాస్, చింతకుంట్ల విజయ్, దెంది వెంకట్ రెడ్డి, ఉడుత అక్రం యాదవ్, బాదేపల్లి పులిరాజు, గ్యార పోషయ్య, కొడిదూటి జంగయ్య, మల్లోజు గోపి, మామిడి పరమష్, కేశగోని రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

పెద్దఅడిశర్లపల్లి : బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ నాయక్ నేడు ఉదయం 10 గంటలకు మండలంలోని ఆదర్శ పాఠశాలలో జరిగే టీఎల్‌ఎం సమావేశంలో పాల్గొననున్నట్టు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు, పీఎసీఎస్ ఛైర్మెన్ వై.వల్లపరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాంపురం, మునావత్‌తండా గ్రామపంచాయతీలలోని గ్రామాలలో పర్యటించి మన ఊరు మన పథకాలు కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, సంబందిత అధికారులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-చండూర్

గట్టుప్పల్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కాలమానిని సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు గంజి యాదయ్య, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు బి. పురుషోత్తం రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కే.కృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరం వాల్ క్యాలెండర్, స్టిక్కర్ క్యాలెండర్ ఉపాధ్యాయులకు ప్రభుత్వ సాధారణ ఐచ్ఛిక సెలవుల సమాచారం, డైరీ ఉపాధ్యాయ సర్వీస్ నియమ నిబంధనలు ప్రభుత్వ ఉత్తర్వులు పాఠశాల విద్య సంబంధ సమాచారం ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సి హెచ్.దుర్గా నాగప్రసాద్, మహిళా ఉపాధ్యక్షులు ఉప్పల శివలీల, ఉపాధ్యాయులు బి. సైదులు, రవీందర్ రెడ్డి, బి. సుజాత, సాయిబాబా, ఎం.సుజాత, సునీత రాణి, పిఎస్ హెచ్ఎం,లింగస్వామి, ఉష , తదితరులు పాల్గొన్నారు.





ముక్కోటి ఏకాదశి వేడుకలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ పరిధిలో వైకుంఠ ఏకాదశి ని పురస్కరించుకుని కృష్ణానది తీరాన వెలసిన హిల్ కాలనీ ఏలేశ్వర మల్లికార్జున స్వామి,సత్యనారాయణ స్వామి,ఫైలాన్ కాలనీలోని శివాలయం, మార్కండేయ స్వామి ఆలయాల్లో సోమవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవాలయాలను దర్శించుకోవడానికి భక్తులు తెల్లవారుజాము నుంచే దేవాలయాలకు పోటెత్తారు. అనంతరం ఆలయ కమిటీ వారు నిర్వహించిన తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పూజారులు, భక్తులు తదితరులున్నారు.



వాటర్ బాటిల్స్ వితరణ

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

సీనియర్ వసతి గృహ సంక్షేమ అధికారి గ్రేడ్ వన్, నాగార్జునసాగర్ టీఎన్జీవోస్ యూనిట్ కార్యదర్శి కడారు లక్ష్మారెడ్డి సతీమణి కీర్తిశేషులు కడారు సునంద పూర్వ తాసిల్దార్ మునుగోడు ఆమె జ్ఞాపకార్థం ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల పెద్దవూర, ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహం తిరుమలగిరి సాగర్, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఐటి పాములలో వసతి పొందుతున్న సుమారు 1200 మంది పేద గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు వాటర్ బాటిల్స్ వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల గౌరవ ప్రధానోపాధ్యాయులు దిరావత్ బాలోజి నాయక్, వసతిగృహ సంక్షేమ అధికారి కే .బాలకృష్ణ ,పాఠశాల బోధన ,బోధ నేతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలో ని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సోమవారం సీనియర్ వసతి గృహ సంక్షేమ అధికారి గ్రేడ్ వన్ నాగార్జునసాగర్ టీఎన్జీవోస్ యూనిట్ కార్యదర్శి లక్ష్మారెడ్డి ఆయన సతీమణి కడారు సునంద జ్ఞాపకార్థం వాటర్ బాటిళ్లను ఉచితంగాపంపిణీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహ వార్డెన్ బాలకృష్ణ మాట్లాడుతూ పెద్దవూరతో పాటు తిరుమలగిరి సాగర్, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఐటి పాముల యందు వసతి పొందుతున్న సుమారు 1200 మంది పేద గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు వాటర్ బాటిల్స్ బహుకరించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల గౌరవ ప్రధానోపాధ్యాయులు దిరావత్ బాలోజి నాయక్, బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్సీలకు ప్రభుత్వ భూమిని పంచి ఇవ్వాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 198లో ఉన్న ప్రభుత్వ భూమిని ఎస్సీ పేదలకు ప్రభుత్వం పంచి ఇవ్వాలని మిర్యాలగూడ ఆర్డీవో, తహసీల్దార్‌లకు ఏఐకెఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ కాల్వపల్లి గ్రామంలో ప్రభుత్వ భూమిని 5నుండి 20 ఎకరాల ఆక్రమించుకొని మాదిగ ఎస్సీలను ధనిక రైతులు బెదిరిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎస్సిలకు 3 ఎకరాలు భూమికి పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, కాశి, బచ్చలకూరి నరేష్, తలకొప్పుల శ్రీను, కోట రాంబాబు, నూకపంగు బిక్షం, కోట కృష్ణ పాల్గొన్నారు.



రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హాలియా

కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందూరు రఘువీర్ రెడ్డి 43వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మిఠాయిలు పంచి వేడుకలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షులు వేంపటి శ్రీనివాస్, ఎస్టీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు సపావత్ పాండు నాయక్,మైనారిటీ సెల్ అధ్యక్షులు మజహర్ మోహిఉద్దీన్, ఓ బీసీ పట్టణ అధ్యక్షులు కుకడాల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్‌రెడ్డి, సాదిక్, అమరేందర్‌రెడ్డి,రాజేందర్‌రెడ్డి, నక్క



ఆనంద్‌బాబు, నకరకంటి సైదులు, మల్లారెడ్డి, భాను చందర్ రెడ్డి, రామ్‌రెడ్డి, చందు నాయక్, ముని, సర్దార్ నాయక్, గోవర్ధన్, అజ్జు, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : పెద్దవూర మండల కేంద్రంలోని చలకుర్తి ఎక్స్ రోడ్డు వద్ద టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన నాయకులు కుందూరు రఘువీర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. వృద్ధులకు, వికలాంగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాలియ పట్టణ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్లూరి వెంకటేశ్వర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు పగడాల నాగరాజు, యూత్ నాయకులు హన్మంత రెడ్డి, మోహన్ నాయక్, లాలూనాయక్, పిఏసిఎస్ డైరెక్టర్ చీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించినందుకే మీరా వలిని తీవ్రంగా పొడిచారు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



గత ఆదివారం తెల్లవారు జామున నందికొండ మున్సిపాలిటీ బస్టాండ్ సమీపంలో జరిగిన గొడవపై ప్రశ్నించినందుకే తన కుమారుడు మీరావలిని కొందరు యువకులు పగిలిన బీర్ సీసాలతో విచక్షణ రహితంగా పొడవడంతో 62 కుట్లు పడ్డాయని అతని తండ్రి ఖాసీం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. గొడవ జరుగుతుందన్న సమాచారం మేరకే మా కుమారుడు అక్కడికి వెళ్లాడని ఎందుకు కొట్టారని ప్రశ్నించినందుకు యువకులు నా కుమారుడైన మిరావలిపై దాడి చేసి తీవ్రంగా గాయాపర్చారని రక్తపు మడుగులో పడివున్న నా కుమారుడిని స్థానికులు స్థానిక దవాఖానకు తీసుకెళ్లారని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.నా కుమారుడిపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.



కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

కాంగ్రెస్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ స్థానిక రాజీవ్ చౌరస్తా వద్ద సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల నిధుల దుర్వినియోగంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చలో ధర్నా చౌక్ వెళుతుండగా రేవంత్‌రెడ్డిని హౌస్ అరెస్టు, ఎక్కడికక్కడ కాంగ్రెస్ పార్టీ నాయకులకు అరెస్టులు చేయడం అక్రమం మన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ నెంబర్ చిరుమర్రి కృష్ణయ్య, కాంగ్రెస్ అధ్యక్షులు పోదిలే శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్ మున్సిపల్ కౌన్సిలర్లు క్రికెటర్ జానీ, గంధం రామకృష్ణ, పొదిలి వెంకన్న, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అజార్, సలీమ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామలింగయ్య మండల మైనార్టీ అధ్యక్షుడు గౌస్ సైదులు లింగయ్య, చాంద్ మస్తాన్ పర్వేజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.